

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## అమరావతికి
# రూ.15 వేల కోట్లు!

- ఏపీ ఎగిరి గంతేసేలా కేంద్ర బడ్జెట్‌లో నిధులు
- జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు పూర్తి సాయం
- రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజ్
- పారిశ్రామికాభివృద్ధికి ఇతోధిక సహకారం
- విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు సాయం
- ప్రాజెక్టులకు విదేశీ ఆర్థిక సంస్థలనుంచి సాయం
- కేంద్ర పన్నుల వాటాలో రాష్ట్ర వాటా పెంపు

3

### తొలి పద్దు పొడిచింది!
## వికసిత భారత్ లక్ష్యంగా..

కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

- కేంద్ర బడ్జెట్ పరిమాణం రూ.48.21 లక్షల కోట్లు
- మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
- పన్ను ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు

2 లో

## భరోసానిచ్చే బడ్జెట్

- ప్రధాని మోదీ

- వివరాలు 3 లో..

### కేంద్ర నిధులతో
## రాష్ట్ర పునర్నిర్మాణం

- పోలవరం పూర్తికి కేంద్ర బాధ్యత మంచి పరిణామం
- బుందేల్‌ఖండ్ తరహా పారిశ్రామిక రాయితీలకు అవకాశం
- ప్రతిపాదనలను ఆమోదించిన మోదీ, కేంద్రానికి కృతజ్ఞతలు
- బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం

3 లో

## హు కిల్డ్ బాబాయ్?
# త్వరలోనే జవాబు చెప్తా

- ఐదేళ్ల విధ్వంసంతో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం
- బడ్జెట్‌కూడా పెట్టుకోలేని దుస్థితికి తెచ్చారు
- తుగ్లక్ నిర్ణయంతో రాజధాని కలను చంపేశారు
- ప్రభుత్వ ఆదాయాన్ని విచ్చలవిడిగా దోచేశారు
- అసెంబ్లీలో మరో 3 శ్వేతపత్రాల విడుదల చేస్తాం
- రెండునెలల తర్వాత బడ్జెట్ ప్రవేశ పెడతాం
- కేంద్రం సాయంతో అమరావతికి మంచిరోజులు
- ఆర్థికమంత్రికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు
- శాసనసభ సమావేశాల్లో సీఎం చంద్రబాబు

4 లో



## కుప్పానికి తరచూ వస్తా

- మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా
- సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు
- అధికారం కాదు... మీ ప్రేమాభిమానాలే శాశ్వతం
- కమ్మగుట్టపల్లి మహిళలతో భువనమ్మ ముఖాముఖి



- వివరాలు 11 లో..

## 'నాడు- నేడు' పనులపై సమగ్ర విచారణ

- అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ ప్రకటన
- గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యావ్యవస్థ నాశనం
- తొలి ఏడాది ఒక్కొక్కటిగా ప్రక్షాళన చేస్తామని వెల్లడి



- వివరాలు 9 లో..



## జగన్‌ను ఉపేక్షించం!

- ఫిర్యాదులన్నీ గత పాలకుడి దాష్టీకంపైనే..
- బాధితులకు బాసటగా ప్రజా ప్రభుత్వం
- ప్రజాదర్బార్‌లో మంత్రి కొల్లు రవీంద్ర హామీ
- సమస్యలతో వచ్చిన వారికి తక్షణ పరిష్కారం
- తప్పుడు కేసులు, సమస్యలపై అధికారులకు ఫోన్
- తెదేపా కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన బాధితులు

14 లో

## డిజైన్లలో జాప్యముండదు!



- పోలవరం ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీ ఛైర్మన్ ఓహ్రా
- అనుమతులు కోరిన మంత్రి రామానాయుడికి హామీ

14 లో




ఎన్నో ఆశలు, భారీ అంచనాల మధ్య కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 11.04 గంటలకు ప్రారంభమైన బడ్జెట్ ప్రసంగం 12.30 వరకు సాగింది. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు సంతృప్తిపరుస్తూనే.. ఎన్డీయే సర్కారు లక్ష్యంగా పెట్టుకున్న వికసిత్ భారత్ దిశగా కేంద్ర బడ్జెట్ రూపకల్పన సాగింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా 7వసారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ -ఆర్థికరంగానికి ఊతమిచ్చేదే. కేంద్ర బడ్జెట్ పరిమాణం రూ.48.21 లక్షల కోట్లు. మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు. పన్ను ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు. ద్రవ్యలోటు 4.9 శాతం ఉండవచ్చని అంచనా. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా వేశారు.

తొమ్మిది ప్రాధాన్యాంశాల ఆధారంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్ రూపొందించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలను ప్రాధాన్యంగా తీసుకున్నారు నిర్మలమ్మ.

## తొలి పద్దు పొడిచింది!

# వికసిత భారత్ లక్ష్యంగా..

## కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

- కేంద్ర బడ్జెట్ పరిమాణం రూ.48.21 లక్షల కోట్లు
- మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
- పన్ను ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు
- ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండొచ్చని అంచనా
- అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు అంచనా
- గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు
- నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు
- మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్‌లో పెద్దపీట
- రూ.11.11 లక్షల కోట్లు కేటాయించిన కేంద్రం
- మహిళాభివృద్ధికి రూ.3 లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు
- అర్బన్ హౌసింగ్ కోసం రూ.2.2 లక్షల కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు
- స్టాంప్ డ్యూటీ పెంచుకునేందుకు రాష్ట్రాలకు అనుమతి
- మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీతగ్గింపు
- ముద్రలోన్ పరిమితి రూ.20 లక్షలకు పెంపు
- యువత కోసం ఐదు పథకాలతో పీఎం ప్యాకేజ్
- విద్య, నైపుణ్యాభివృద్ధికి రూ.లక్షా 48 వేల కోట్లు
- కోటి ఇళ్లకు సోలార్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్
- ఐదు వరద బాధిత రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు
- ఎంఎస్ఎంఇలకు కెడిట్ గ్యారంటీ పథకాలు
- త్వరలో రూ.100 కోట్ల రుణాలిచ్చే కొత్త పథకం
- యంత్రపరికరాల కొనుగోలుకు టెర్మ్ రుణాలు
- 100 నగరాల్లో ప్లగ్ అండ్ ప్లే తరహా పారిశ్రామిక పార్కులు
- దేశంలో చిన్న ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ప్రోత్సాహం
- వారణాసి తరహాలో గయలో టెంపుల్ కారిడార్

ఢిల్లీ (చైతన్య రథం): ఎన్నో ఆశలు, భారీ అంచనాల మధ్య కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 11.04 గంటలకు ప్రారంభమైన బడ్జెట్ ప్రసంగం 12.30 వరకు సాగింది. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు సంతృప్తిపరుస్తూనే.. ఎన్డీయే సర్కారు లక్ష్యంగా పెట్టుకున్న వికసిత్ భారత్ దిశగా కేంద్ర బడ్జెట్ రూపకల్పన సాగింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా 7వసారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ -ఆర్థికరంగానికి ఊతమిచ్చేదే. కేంద్ర బడ్జెట్ పరిమాణం రూ.48.21 లక్షల కోట్లు. మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు. పన్ను ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు. ద్రవ్యలోటు 4.9 శాతం ఉండవచ్చని అంచనా. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా వేశారు.

నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి బడ్జెట్ ఇది. ఎన్నికలకు ముందు ప్రకటించినట్టే.. వికసిత్ భారత్ లక్ష్యంగా సాగిన బడ్జెట్‌పై సహజంగానే ఉత్కంఠ కనిపించింది. మూడోసారి అధికారంలోకి తీసుకొచ్చిన ప్రజలపై మోదీ సర్కారు ఎలాంటి వరాలు కురిపించనుందోనని దేశ ప్రజలు ఆసక్తిగా చూశారు. వారి అంచనాలకు తగినట్లే.. పలు సంస్కరణలను ప్రకటించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ఆదాయపు పన్నుపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. స్టాండర్డ్ డిడక్షన్ రూ.50వేల నుంచి రూ.75వేలకు పెంచగా.. కొత్త పన్ను విధానంలో ఉన్నవారు మాత్రమే దీనివల్ల ప్రయోజనం పొందుతారు.

### నిర్మలమ్మ పద్దులో కీలకాంశాలు

తొమ్మిది ప్రాధాన్యాంశాల ఆధారంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్ రూపొందించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలను ప్రాధాన్యంగా తీసుకున్నారు నిర్మలమ్మ.

స్టాండర్డ్ డిడక్షన్ రూ.50వేల నుంచి రూ.75వేలకు పెంపు. కొత్త పన్ను విధానం శ్లాబుల్లో మార్పులు. సున్నానుంచి రూ.3 లక్షల వరకు ఎలాంటి పన్నూ లేదు.

మొబైల్ ఫోన్లు, మొబైల్ పీసీడీఏ, మొబైల్ ఛార్జర్లపై విధించే బేసిక్ కస్టమ్స్ డ్యూటీ 15 శాతానికి తగ్గింపు. బంగారం, వెండిపై దిగుమతి సుంకం 6 శాతానికి తగ్గింపు. ప్లాటినమ్‌పై 6.4శాతానికి కుదింపు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 3 కోట్ల అదనపు ఇళ్ల నిర్మాణం. అర్బన్ హౌసింగ్ కోసం ఐదేళ్లలో రూ.2.2 లక్షల కోట్లు కేటాయింపు.

పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల కోసం అద్దె గృహాల నిర్మాణం. పీపీపీ విధానంలో డార్మిటరీ తరహా ఇళ్ల నిర్మాణం.

ముద్రా రుణాలు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంపు. బడ్జెట్లో గ్రామీణాభివృద్ధికి రూ.2.6 లక్షల కోట్లు కేటాయింపు

ప్రకృతి వ్యవసాయంలోకి దేశవ్యాప్తంగా కోటిమంది రైతులను తీసుకొచ్చే ప్రణాళిక. 5 రాష్ట్రాల్లో కిసాన్ క్రెడిట్ కార్డులు. వ్యవసాయం దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు.

వచ్చే ఐదేళ్లలో 20 లక్షలమంది యువతకు నైపుణ్యాల శిక్షణ. 500 పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్‌లు.

దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు విద్యార్థులకు రూ.10 లక్షల వరకు విద్యా రుణాలు.

మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్ల కేటాయింపు. జీడీపీలో ఇది 3.4 శాతానికి సమానం.

మహిళలు, బాలికల కోసం రూ.3 లక్షల కోట్లతో పథకాలు. విద్య, ఉపాధి, నైపుణ్యాలభివృద్ధికి రూ.1.48 లక్షల కోట్లు.

ఎంపిక చేసిన నగరాల్లో స్ట్రీట్ ఫుడ్ హబ్‌ల ఏర్పాటు. రాష్ట్రాల మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రూ.1.5 లక్షల కోట్లతో దీర్ఘకాల వడ్డీరహిత రుణాలు.

కొత్త ఉద్యోగులకు మూడు ప్రోత్సాహకాలు. సంఘటిత రంగంలోకి ప్రవేశించిన తొలిసారి ఉద్యోగులకు ఒక నెల వేతనం మూడు వాయిదాల్లో గరిష్టంగా రూ.15 వేలు చెల్లింపు. నెలకు గరిష్టంగా రూ.లక్షలోపు వేతనం ఉన్నవారు అర్హులు. దీనివల్ల 210 లక్షల మంది యువతకు లబ్ధి.

పీఎం స్వనిధి కింద వంద నగరాల్లో ప్రత్యేక వారాంతపు సంతల ఏర్పాటు.

క్యాపిటల్ గెయిన్స్ విధానం సరళీకరణ, దీర్ఘకాల లాభాలపై 12.5శాతం పన్ను. స్టార్టప్‌లకు ప్రోత్సాహకం. ఏంజెల్ ట్యాక్స్ రద్దు.



అంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి, పోలవరం రెండూ రెండు కళ్లు. ఆనందబాష్పాలతో రెండు కళ్లూ చెమ్మగిల్లేలా వరాలు కురిపించింది కేంద్రం. 2024-25 కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ -ఏపీని ప్రస్తావించినపుడు ఐదుకోట్ల అంధ్రుల కళ్లు చెమ్మగిల్లే ఉంటాయి. రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఆర్థికంగా నష్టపోయిన అంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేలా సీతారామన్ శుభవార్త ప్రకటించారు. జవసత్వాలుడిగిన ఏపీకి కొత్త ఉత్తేజాన్నిస్తూ కేంద్ర బడ్జెట్లో ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల సాయాన్ని వివిధ అభివృద్ధి ఏజెన్సీల ద్వారా ఇవ్వనున్నట్టు వెల్లడించారు. ఈ సాయాన్ని ఏటా కొనసాగిస్తామన్న హామీ మరింత సంతోషాన్నిచ్చేదే. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామనీ సీతారామన్ ప్రకటించారు.



# కేంద్ర బడ్జెట్ 2024 - 25

# భరోసానిచ్చే బడ్జెట్

- ప్రధాని మోదీ



ఢిల్లీ (చైతన్య రథం): 2024-25కు సంబంధించి లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చేదేనని ప్రధాని నరేంద్రమోదీ కొనియాడారు. దళితులు, అణగారిన వర్గాలకు శక్తినిచ్చే బడ్జెట్‌గా అభివర్ణించారు. 'మహిళల ఆర్థిక స్వావలంబనకు ఈ బడ్జెట్‌తో బాటలేశాం. చిరు వ్యాపారులు, ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి కొత్త మార్గాలు వేస్తున్నాం. ఈ బడ్జెట్‌తో మౌలిక, తయారీ రంగాలు బలోపేతం కావడం ఖాయం. దేశ ఆర్థికాభివృద్ధికి బడ్జెట్ దోహదం చేస్తుంది. ఉద్యోగ కల్పన, స్వయం ఉపాధికి ప్రాధాన్యతనిచ్చాం. ఎంప్లాయిమెంట్ లింక్ స్కీమ్ ద్వారా కొత్త ఉద్యోగాల కల్పన సాధ్యం. కొత్త ఉద్యోగులకు తొలి జీతం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది. కోటిమందికి ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తున్నాం. ఇంటర్న్‌షిప్ ద్వారా గ్రామీణులకూ పెద్ద కంపెనీల్లో పనిచేసే అవకాశం ఉంటుంది అని మోదీ వ్యాఖ్యానించారు.

### యువతరం కలలు నెరవేర్చే బడ్జెట్

బడ్జెట్లో నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేశామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అందుకే ఇది యువతరం కలలు నెరవేర్చే బడ్జెట్‌గా కనిపిస్తోందన్నారు. గ్రామంనుంచి మహా నగరం వరకూ అందర్నీ వ్యాపారవేత్తలను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముద్రా రుణాల పరిధిని రూ.10 లక్షలనుంచి రూ.20 లక్షలకు పెంచామన్నారు. భారత్‌ను గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చనున్నట్టు మోదీ స్పష్టం చేశారు. ఎంఎస్‌ఎంఈలకు రుణాలు అందించేందుకు కొత్త పథకం తీసుకొస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# కేంద్ర నిధులతో రాష్ట్ర పునర్నిర్మాణం

- పోలవరం పూర్తికి కేంద్ర బాధ్యత మంచి పరిణామం
- బుందేల్‌ఖండ్ తరహా పారిశ్రామిక రాయితీలకు అవకాశం
- ప్రతిపాదనలను ఆమోదించిన మోదీ, కేంద్రానికి కృతజ్ఞతలు
- బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం



అమరావతి(చైతన్యరథం): కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యంపై సీఎం చంద్రబాబు స్పందించారు. బడ్జెట్ రాష్ట్రానికి తోడ్పాటును ఇచ్చేలా ఉందని,రాష్ట్ర పునర్నిర్మాణానికి ఎంతో దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌పై తనను కలిసిన మీడియాతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. తన ఢిల్లీ పర్యటనల సందర్భంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం ముందు ఉంచిన ప్రతి పాదనలు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణానికి నిధులు ప్రకటించడం వల్ల ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని ఆకాంక్షించారు. ఈ కారణంగా రాష్ట్రానికి పన్నుల రూపేణా ఆదాయం లభిస్తుందని అన్నారు. వివిధ ఏజెన్సీల ద్వారా వచ్చే అప్పులకు కేంద్రం పూచీకత్తు ఇస్తుందని, వీటికి అదనంగా మరి కొంత గ్రాంట్ కూడా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తమదే అని కేంద్రం ప్రకటించడం మంచి పరిణామమని, మనం కోరుకుంది కూడా ఇదేనని తెలిపారు. వెనుకబడి జిల్లాలకు ఇచ్చే సాయం బుందేల్ ఖండ్ ప్యాకేజ్ తరహాలో ఉంటుందని భావిస్తున్నామని అభిప్రాయపడ్డారు. ఈ ప్యాకేజీలో పారిశ్రామిక రాయితీలు కూడా వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రతిపాదనలకు ఆమోదిస్తూ ప్రగతి శీల, విశ్వాసాన్ని పెంచే కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రధానికి, కేంద్రానికి ఎక్స్ వేదికగా సీఎం శుభాకాంక్షలు తెలిపారు.

# అమరావతి @ రూ.15 వేల కోట్లు!

- ఏపీ ఎగిరి గంతేసేలా కేంద్ర బడ్జెట్‌లో నిధులు
- జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు పూర్తి సాయం
- రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజ్
- పారిశ్రామికాభివృద్ధికి ఇతోధిక సహకారం
- విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు సాయం
- ప్రాజెక్టులకు విదేశీ ఆర్థిక సంస్థలనుంచి సాయం
- కేంద్ర పన్నుల వాటాలో రాష్ట్ర వాటా పెంపు



ఢిల్లీ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి, పోలవరం రెండూ రెండు కళ్లు. ఆనందబాష్పాలతో రెండు కళ్లూ చెమ్మగిల్లేలా వరాలు కురిపించింది కేంద్రం. 2024-25 కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ -ఏపీని ప్రస్తావించినపుడు ఐదుకోట్ల ఆంధ్రుల కళ్లు చెమ్మగిల్లే ఉంటాయి. రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఆర్థికంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేలా సీతారామన్ శుభవార్త ప్రకటించారు. జవసత్వాలుడిగిన ఏపీకి కొత్త ఉత్తేజాన్నిస్తూ కేంద్ర బడ్జెట్లో ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల సాయాన్ని వివిధ అభివృద్ధి ఏజెన్సీల ద్వారా ఇవ్వనున్నట్టు వెల్లడించారు. ఈ సాయాన్ని ఏటా కొనసాగిస్తామన్న హామీ మరింత సంతోషాన్నిచ్చేదే. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామనీ సీతారామన్ ప్రకటించారు.

### వెనుకబాటు జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజ్

రాష్ట్ర విభజన చట్టానికి కట్టుబడి ఉన్నామని బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ ప్రకటించడం శుభపరిణామం. అందులో భాగంగానే పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం అందిస్తామని వెల్లడించారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, రైతులకు జీవనాడి పోలవరం. భారత ఆహార భద్రతకు బహుళార్థక పాజెక్టు ఎంతో కీలకం. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలా చూస్తాం' అని నిర్మలమ్మ భరోసానిచ్చారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. ఇక -విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్లోని పారిశ్రామిక కేంద్రాలకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. విశాఖపట్నం -చెన్నై కారిడార్లో కొప్పర్తికి, హైదరాబాద్-బంగళూరు కారిడార్లో ఓర్వకల్లుకు నిధులు కేటాయిస్తామని నిర్మలమ్మ ప్రకటించారు. అలాగే పూర్వోదయ పథకం కింద ఏపీకి మరింత సాయం అందిస్తామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు తోడ్పాటునందిస్తామని ప్రకటించారు.

### ఏపీకి మరికొన్ని ప్రయోజనాలు

కేంద్రం మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా కేటాయింపులు చేశారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించిన అంశాలే కాకుండా.. ఇతర ప్రయోజనాలనూ ఏపీకి కల్పించారు. విదేశీ సంస్థల సాయంతో అమలయ్యే పలు ప్రాజెక్టులు కింద ఏపీకి నిధులు అందిస్తారు. నేషనల్ డెవలప్‌మెంట్ బ్యాంక్, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్, ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీ కన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ ద్వారా వివిధ ప్రాజెక్టుల కింద ఏపీకి సాయం అందించనున్నారు. ఆంధ్రప్రదేశ్ మండల్ కనెక్టివిటీ అండ్ రూరల్ కనెక్టివిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అండ్ లైవ్లీహుడ్ ఇంప్రూమెంట్ ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్స్ ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ రోడ్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్ట్, ఏపీ ఇంటిగ్రేటెడ్ ఇరిగేషన్ అండ్ అగ్రికల్చరల్ ట్రాన్స్‌ఫార్మేషన్ ప్రాజెక్ట్‌లకు విదేశీ సంస్థలనుంచి సాయం అందనుంది.

### పెరిగిన పన్నుల వాటా

కేంద్ర పన్నుల వాటా నుంచి రాష్ట్రానికి వచ్చే వాటాలో పెరుగుదల లేకపోలేదు. 2024-25 సంవత్సరానికి సంబంధించి కేంద్రం పన్నుల్లో ఏపీ పన్నుల వాటా రూ. 50,474 కోట్లు రానుంది. ఇదే సమయంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కి రూ.620 కోట్లు కేటాయించింది కేంద్రం. సింగరేణి సంస్థకు రూ.1,600 కోట్లు కేటాయించింది. ఇక కీలకమైన పథకాల కింద ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని నిధులు అందించనున్నట్టు కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ వెల్లడించడం ఏపీకి ఎగిరి గంతేసే విషయమే!



# హు కిల్డ్ బాబాయ్?

# త్వరలోనే జవాబు చెప్తా

- ఐదేళ్ల విధ్వంసంతో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం
- బడ్జెట్‌కూడా పెట్టుకోలేని దుస్థితికి తెచ్చారు
- తుగ్లక్ నిర్ణయంతో రాజధాని కలను చంపేశారు
- ప్రభుత్వ ఆదాయాన్ని విచ్చలవిడిగా దోచేశారు
- అసెంబ్లీలో మరో 3 శ్వేతపత్రాల విడుదల చేస్తాం
- రెండునెలల తర్వాత బడ్జెట్ ప్రవేశ పెడతాం
- కేంద్రం సాయంతో అమరావతికి మంచిరోజులు
- ఆర్థికమంత్రికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు
- శాసనసభ సమావేశాల్లో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): హూ కిల్డ్ బాబాయ్? ఈ ప్రశ్నకు త్వరలోనే సమాధానం దొరుకుతుందని అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై తీర్మానించిన ప్రతిపాదనను బలపరుస్తూ శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 'వివేకా హత్య కేసు అనేక మలుపులు తిరిగింది. హత్య జరిగాక ఘటనాస్థలికి సీఐ వెళ్లారు. సీబీఐకి విషయం చెప్పడానికి ఆయన సిద్ధపడ్డారు. కానీ, ప్రభుత్వం అధికార దుర్వినియోగంతో సీఐకి పదోన్నతి కల్పించింది. విచారణాధికారిపై కేసు పెడితే హైకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకునే పరిస్థితి. నేరస్థుడే సీఎం అయితే పోలీసులూ వంతపాడారు. వివేకా హత్య కేసు నిందితుల అరెస్టుకు వెళ్లిన సీబీఐ సిబ్బందే వెనక్కి తిరిగి వచ్చిన పరిస్థితి. ఎన్ని జరిగినా -హూ కిల్డ్ బాబాయ్ అనే ప్రశ్నకు త్వరలోనే సమాధానం దొరుకుతుంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### జగన్ పాలనలో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం

ఆర్థిక ఇబ్బందులవల్ల బడ్జెట్ పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. అందుకే-రెండు నెలల సమయం తీసుకుని రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టాలనే ఆలోచనకు వచ్చాం. పీవీ ఆర్థిక సంస్కరణలు దేశంలో పెను మార్పులకు నాంది పలికాయి. విజన్ 2020 తయారు చేశాక అభివృద్ధి ప్రారంభించాం. నాడు ఐటీకి ప్రాధాన్యమిచ్చాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో బ్రహ్మాండంగా అభివృద్ధి సాధ్యమైంది. ఇవాళ తెలుగువాళ్లు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా కనిపించే పరిస్థితి. తెలుగువారు అంటే ఆంధ్రప్రదేశ్ అనేలా ఎన్టీఆర్ చేశారు. క్లిష్ట సమయంలో ఓటు చీలకూడదనే ఉద్దేశంతో పవన్ కల్యాణ్ ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెదేపా, జనసేన కలిసి పనిచేస్తాయని మొదటగా పవన్ చెప్పారు. ఇద్దరం కలిసిన అనంతరం భాజపా కూడా ముందుకొచ్చింది. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు నరకం చూశారు. మూడు పార్టీలు కలిశాక ఎవరూ ఊహించని ఫలితాలు వచ్చాయి. ఈ ఎన్నికల ఫలితాలు.. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలిచ్చిన తీర్పు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేవరకు సమష్టిగా ముందుకెళతాం.

### అమరావతికి మళ్లీ మంచి రోజులు

అమరావతిని సర్వ నాశనం చేశారు. రాజధాని కలను చంపేశారు. అమరావతి దేవతల రాజధాని. అలాంటిది నిన్నటి వరకు ఏమైందో మనం చూశాం. కేంద్ర ప్రభుత్వం రాజధానికి ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చి బడ్జెట్లో రూ.15వేల కోట్లు కేటాయించింది. అమరావతికి మళ్లీ మంచిరోజులు వచ్చాయనే ఆశ అందరిలో కనిపిస్తోంది. రాజధాని నిర్మాణం పూర్తయి ఉంటే, దాదాపు రెండు మూడు లక్షల కోట్ల రూపాయల ప్రజా సంపద వచ్చి ఉండేది. ఈరోజు అప్పులు చేయాల్సిన అవస్థ తీరేది. తెదేపా హయాంలో ఏపీ జీవనాడి పోలవరం 72శాతం పూర్తయింది. 2020-21 నాటికి పూర్తి కావాల్సిన ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారు. కావాలని కాంట్రాక్టర్లను, అధికారులను మార్చడం.. రివర్స్ టెండరింగ్‌కు వెళ్లడం చేశారు. పోలవరాన్ని సాధ్యమైనంత తొందరలోనే పూర్తి చేస్తామని బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్దిష్టమైన హామీ ఇచ్చారు. మనస్ఫూర్తిగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

### మరో 3 శ్వేతపత్రాలు విడుదల చేస్తాం

ప్రభుత్వ ఆదాయం ఐదేళ్లలో దోపిడీ జరిగింది. ఇసుక, మద్యం వంటివి రూ.లక్షల కోట్లమేర దోపిడీ జరిగాయి. అసమర్థ నిర్ణయాలతో అభివృద్ధిలేక ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నమైంది. 2019 నుంచి రాష్ట్ర వృద్ధి రేటు పడిపోయింది. మూలధనాన్ని 60శాతం మేర తగ్గించారు.జలవనరులపై 56శాతం,రోడ్లపై 85శాతం మూలధనం తగ్గింది. రాష్ట్రంలో తప్పకుండా రోడ్లను బాగుచేస్తాం.రేపటినుంచి మరో 3శ్వేతపత్రాలు అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని చంద్రబాబు ప్రకటించారు.

## సీఎం చంద్రబాబు ప్రసంగంలోని ముఖ్యాంశాలు

పొట్టి శ్రీరాములు త్యాగఫలంతోనే మద్రాసుతో వేరుపడి ప్రత్యేకంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది. 1953 అక్టోబరు 1న కర్నూలు కేంద్రంగా మొదట ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం. తర్వాత ఆంధ్ర- తెలంగాణ భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైంది. దేశంలో మొదటిసారి ఆంధ్రప్రదేశ్ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికింది.2014లో మళ్లీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలుగా ఏర్పడ్డాయి. దీంతో శాశ్వత చిరునామా లేకుండా మనం ఇబ్బంది పడ్డాం.

నవ్యాంధ్ర ఏర్పడి పదేళ్లైంది. అయినా రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నాం. తెలుగుదేశం హయాంలో అమరావతిని రాజధానిగా ప్రకటిస్తే... గత ప్రభుత్వం మూడు రాజధానుల ముచ్చట తీసుకొచ్చింది.

ఆర్థిక ఇబ్బందులవల్ల కనీసం బడ్జెట్ కూడా పెట్టుకోలేని పరిస్థితిలో రాష్ట్రం ఉంది. గత పాలకుడి వైఫల్యమే ఈ దుస్థితికి కారణం. అందుకే మళ్లీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణ వల్ల పబ్లిక్ ప్రవేటు పార్టనర్ షిప్ పెరిగింది. నరేంద్రమోడీ తీసుకొచ్చిన వికసిత్ భారత్ 2047 విజన్‌లో భాగంగా ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

మనమంతా సమష్టిగా పనిచేస్తే రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేసుకోవచ్చు. సుమారు 2, 3 కోట్లమంది తెలుగువాళ్లు విదేశాల్లో ఉన్నారు. ఎక్కువమంది అమెరికాలో ఉన్నారు. అమెరికాలో గత పాతికేళ్లలో వచ్చిన మార్పువల్ల మన భారత సంతతికి చెందిన వారి తలసరి ఆదాయం 1.19 లక్షల డాలర్లుగా ఉంది. తరువాత తైవాన్ సంతతికి చెందిన వారి తలసరి ఆదాయం 95,700 డాలర్లుగా ఉంది.

గత ప్రభుత్వం ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టామని గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు. మారుమూల ప్రాంతాల్లో సరైన టీచర్లు లేకుండా చదువుకున్న వాళ్లూ అత్యధిక ఆదాయం సాధిస్తున్న స్థితిలో ఉన్నారు. అది తెలుగువారి సామర్థ్యం.


గత ఐదేళ్లలో జరిగిన పరిస్థితులు సభలో నెమరు వేసుకోవడం చాలా అవసరం. జూన్ 4న వచ్చిన ఎన్నికల ఫలితాలు కొత్త చరిత్ర సృష్టించాయి. ఇది ప్రజా చైతన్యానికి నిదర్శనం. ఎన్డీయే కూటమికి 57 శాతం ఓట్లు వచ్చాయి. చరిత్రలో ఏ పార్టీకి ఈ స్థాయిలో ఓట్లు రాలేదు. నా రాజకీయ జీవితంలో ఇలాంటి విజయం ఎన్నడూ చూడలేదు. ఇది మాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం. ఎంపీలకు సాధారణంగా 90 వేలు 80 వేలు మెజార్టీ వస్తుంది. కానీ ఎమ్మెల్యే అభ్యర్థులకు 90 వేల పైన మెజార్టీ రావడం సంతోషకరం.

రాష్ట్రాభివృద్ధి కోసం నిలబడిన వ్యక్తి పవన్ కల్యాణ్. నన్నుఅరెస్టు చేసినప్పుడు జైలుకొచ్చి పరామర్శించి అనంతరం ప్రభుత్వ ఓట్లు చీలకూడదని పొత్తు ప్రకటించారు. టీడీపీ, జనసేన కలిసిన తర్వాత బీజేపీ కూడా కలయికకు ముందుకొచ్చింది. మూడు పార్టీలు కలిసి సునామీ సృష్టించాయి. ఈ విజయాన్ని ఎవ్వరూ ఊహించలేదు. రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టి అన్ని విధాలా అభివృద్ధి చేసేవరకు ఏమాత్రం ఆలోచించకుండా సమైఖ్యంగా ముందుకు వెళ్దామని సభ ద్వారా హామీ ఇస్తున్నాం.

మొన్నటి ఎన్నికల్లో రాష్ట్రం కోసం, తమ బిడ్డల కోసం, భవిష్యత్ తరాల కోసం ప్రజలు గొప్ప తీర్పునిచ్చారు. ఉపాధి కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిన వలస కూలీలు సైతం వచ్చి ఓట్లు వేశారు. వివిధ దేశాల్లో ఉండే తెలుగువారు సైతం లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని వచ్చి ఓట్లు వేశారు. ఎప్పుడూ ఓటేయడానికి రానివాళ్లు కూడా వచ్చి అర్ధరాత్రి వరకూ ఉండి ఓట్లేశారు. వాళ్లందరికీ నేను సభ ద్వారా శిరసువంచి పాదాభివందనం చేస్తున్నా.

ఐదేళ్లపాటు ప్రజలు నరకం చూశారు. నరకమంటే ఎలా ఉంటుందో గతంలో చూశాం. రాష్ట్ర చరిత్రలో గత పాలనలో చీకటిరోజులు చూశాం. ఆస్తుల సెటిల్ మెంట్, దొరికిన భూములు, 40 ఏళ్లుగా సంపాయించిన ఆస్తులను సైతం మెడమీద కత్తి పెట్టి రాయించుకున్నారు.

ఆడబిడ్డల ప్రాణానికి రక్షణ లేదు. మనిషి ప్రాణానికి విలువ లేకుండా చేశారు. క్షేమంగా ఇంటికి తిరిగొస్తామనే ఆశ ఎవ్వరికీ లేని పరిస్థితిని గత ఐదేళ్లు చూశాం. ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, విధ్వంసాలు, కబ్జాలు, దాడులు, కేసులే. ఇదే సభలో ఉన్న సభ్యులు కూడా గత ప్రభుత్వంలో చాలామంది ఇబ్బందులకు గురయ్యారు.



చైతన్యరథం

# సీఎం చంద్రబాబు ప్రసంగంలోని ముఖ్యాంశాలు

స్పీకర్ స్థానంలో కూర్చొన్న మీలాంటి వ్యక్తిపైనా అత్యాచారయత్నం కేసుపెట్టి వేధించారు. ఇవన్నీ తలచుకుంటే ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతు న్నాను. ధూళిపాళ్ల నరేంద్ర, అచ్చెన్నాయుడుపై కేసులు పెట్టారు. రఘురామకృష్ణరాజు ఏమవుతాడో తెలియని పరిస్థితిని కల్పించారు.

ఉపాధి లేదు. ఉద్యోగాలు లేవు. బాధపడని వర్గం లేదు. జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయి. అంతటా అభద్రత, అశాంతి, ఆందోళన, అసంతృప్తి. వీటన్నిటినీ భరించలేకే కూటమికి భారీ మెజార్టీ ఇచ్చారు ప్రజలు. గతంలో అహంకారంతో విర్రవీగిపోయారు. అసమర్థత, అవినీతి, విధ్వంసంతో వ్యవస్థలను ఏవిధంగా నాశనం చేశారో చూశాం. రాష్ట్రం బ్రాండ్ ఇమేజీని దెబ్బతీశారు.

వ్యవసాయ శాఖ పూర్తిగా మూతపడిపోయింది. కాలువల్లో పూడిక తీయలేని పరిస్థితి. వర్షాలు పడితే పొలాలన్నీ నీట మునిగిపోయే పరిస్థితి కల్పించారు. ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. ఉన్న ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు కూడా పెట్టలేకపోయారు. కొన్ని చోట్ల గేట్లు కొట్టుకుని పోతే తిరిగి వాటిని అమర్చలేని పరిస్థితి. అంతటి భయంకరమైన పాలనను మనం చూశాం.

ప్రభుత్వ టెర్రరిజంతో పెట్టుబడులు పరారయ్యాయి. అమరరాజా పరిశ్రమను అన్ని విధాలా ఇబ్బందులు పెట్టారు.
చివరకు పెట్టుబడులు వేరే రాష్ట్రానికి వెళ్లే పరిస్థితి కల్పించారు. సొంతరాష్ట్రంలో పుట్టిన పారిశ్రామికవేత్త కూడా పెట్టుబడి పెట్టలేని పరిస్థితి కల్పించారు.

దేశంలోనే ఎక్కువ శాతం నిరుద్యోగం ఉన్న రాష్ట్రం ఏపీ. ఐదేళ్లలో విపరీతంగా క్రైం రేటు పెరిగింది. దళితుల హత్యలు పెరిగాయి. ఇన్ని చేసి, ప్రజాస్వామ్యాన్ని కాపాడమని అసెంబ్లీకి ప్లకార్డు పట్టుకుని రావడం విడ్డూరం. దళితుడి శవాన్ని డోర్ డెలివరి చేసిన వ్యక్తి కూడా అ ప్లకార్డు పట్టుకుని వచ్చాడు. అబ్దుల్ సలాం కుటుంబాన్ని నేనెప్పుడూ మరచిపోలేను. బాధలు భరించలేక అబ్దుల్ సలాం కుటుంబ సభ్యులు ఆత్మహత్య చేసుకున్నారు. అబ్దుల్ సలాం కుటుంబాన్ని పరామర్శించనటువంటి నాటి ముఖ్యమంత్రి నిన్న అదే పార్టీకి ఒకప్పుడు చెందిన ఇద్దరు వ్యక్తులు వ్యక్తిగత కారణాల వల్ల ఒకతను చంపితే దాన్ని రాజకీయం చేస్తూ ఢిల్లీలో ధర్నా చేయడానికి వెళ్లాడు. సభకు వచ్చే ధైర్యం అతనికి లేదు.

డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగిన నేరానికి అతడ్ని వేటాడి వేటాడి పిచ్చివాడ్ని చేసి నడిరోడ్డులో చంపేశారు. పెంచిన మద్యం రేట్ల గురించి విమర్శించాడనే నెపంతో ఓంప్రతాప్‌ను చంపి ఆత్మహత్య కింద సృష్టించారు. బాపట్ల జిల్లాలో పదో తరగతి బాలుడిపైన అమర్నాథ్ గౌడ్... తన అక్కని అవమానిస్తున్నారని ప్రశ్నించినందుకు పెట్రోలు పోసి తగలబెట్టారు. నిందితులకు రక్షణ కల్పించారు.

సభలో నాకు జరిగిన అవమానం నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. ఆ రోజు నేను చాలా బాధపడ్డా, గత పాలకులు చేసిన అవమానానికి. ఇది కౌరవ సభ, ఈ సభలో నేనుండను. దీన్ని గౌరవ సభ చేసిన తరువాత మళ్లీ అడుగుపెడతాను అని అ రోజు ప్రతిజ్ఞ చేసి బయటకు వచ్చాను. నా బాధను చెప్పుకోవడానికి కూడా నాకు మైకు ఇవ్వలేదు. పవన్ కల్యాణ్‌ను ఎన్నోసార్లు వ్యక్తిగతంగా విమర్శించారు.

రూ.41 వేల కోట్లు అవినీతి జరిగిందని సీబీఐ ఛార్జి షీటు వేసింది. అది చూసిన తరువాతైనా మారతారని నేను అనుకున్నాను.డబ్బుల పిచ్చితో ఇసుక మద్యం,మైనింగ్, భూములు,సెటిల్‌మెంట్లు చేసి లక్షల కోట్ల రూపాయలు దోపిడీ చేశారు. అసమర్థ నిర్ణయాలతో అభివృద్ధి లేక ఆర్థికవ్యవస్థ పూర్తిగా చిన్నా భిన్నమైపోయింది. 2014-2019 మధ్య అభివృద్ధి సీఏజీఆర్ 13.5 శాతం ఉంది. 2019 నుంచి యథేచ్ఛగా జరిగిన విధ్వంసం వల్ల వృద్ధి రేటు బాగా పడిపోయింది.

మూల ధన వ్యయాన్ని 60 శాతం తగ్గించేశారు. జలవనరులపై 56 శాతం ఖర్చు తగ్గించారు. రోడ్లపైన 85 శాతం తగ్గించారు. ఈ రోజు రోడ్లు చూస్తే ప్రభుత్వానికి ఒక సవాల్‌గా మారింది. ఈ రోడ్లన్నీ మళ్లీ బాగుచేసే బాధ్యత తీసుకుంటున్నాం.

రెవెన్యూ వార్షిక వృద్ధి రేటు 12.8 శాతం నుంచి 8.1 శాతానికి తగ్గిపోయింది.మూలధన వ్యయం వృద్ధి 26.4శాతం నుంచి 3.4శాతానికి తగ్గిపోయింది. ఒక శాతం వృద్ధి రేటువల్ల రూ.15 వేల కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. ఈరోజు 10 శాతం వృద్ధి రేటును



15 శాతం చేయగలిగితే రూ.75వేల కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. కానీ అభివృద్ధి తగ్గిపోయింది.

రూ.500 కోట్లు ఖర్చుపెట్టి కొండంతా తొలిచేసి ప్యాలెస్ కట్టారు. అ ప్యాలెస్ ఎందుకు కట్టారంటే ప్రధానమంత్రి, రాష్ట్రపతి అతిధ్యం కోసం కట్టామంటున్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలు అయ్యాక ఎమ్మెల్యేలతో పాటు నేను కూడా రిషికొండ ప్యాలెస్ సందర్శిస్తాను. ఆ ప్యాలెస్ ఏం చేయాలో కూడా నాకు అర్థం కావడం లేదు. ఎవరికివ్వాలి, ఏం చేయాలి? 7 స్టార్, 9 స్టార్ హెూటల్స్ కూడా దాని ముందు ఏం పనిచేయవు. అధికారంలోకి రాగానే ప్రజావేదిక కూల్చి శిథిలాలు కూడా తీయలేదు. అందుకే కసిగా అమరావతి నిర్మాణం కోసం ముందుకెళదాం.

విద్యుత్తు రంగంపై రూ.1.29 లక్షల కోట్లు అప్పులున్నాయి. ఒక్క మైనింగ్ డిపార్టుమెంటు రూ.20 వేల కోట్లు దోచుకున్నారు. ఇసుక దోపిడి జరుగుతోందని ఎవరైనా రోడ్డుమీదకు వస్తే ఇంటివద్దనే వాళ్లందర్నీ నిర్బంధించి పోలీసు కాపలాలు పెట్టారు. ఒక వ్యక్తి చెడ్డవాడు అయితే కుటుంబం నష్టపోతుంది. పాలకుడు నేరస్థుడు, దోపిడీదారుడైతే అరాష్ట్రం మొత్తం నష్టపోతుంది. 2019లో నేను దండం పెట్టి అడిగినా, ప్రజలు కూడా ఆశపడ్డారు ఏదో చేస్తాడని నమ్మారు.

శాశ్వతంగా రాజకీయాలకు అర్హతలేని వ్యక్తి జగన్. రాజకీయాల్లో ఎవరైనా ఉండొచ్చు కానీ ఇలాంటి వ్యక్తులు మాత్రం ఉండటానికి అర్హత లేదు. చిన్న పార్టీకి చెందిన నాయకుడిపైన అయినా దాడి చేయాలన్నా, విమర్శించాలన్నా భయపడే రోజులుండేవి. అవన్నీ పోయి ఇష్టానుసారం ప్రవర్తించారు. పులివెందులలో ఇప్పటికి కూడా అక్కడ ప్రజలు ఓట్లేస్తే వీళ్లు గెలవలేదు. ఎవరైనా వేరేపార్టీకి వేస్తే వాళ్లు అక్కడ బతకరు. ఎన్నికల య్యాక కూడా కక్ష తీర్చుకునే పరిస్థితి. ఉమ్మడి కడపజిల్లాలో 7సీట్లు ఇచ్చారు. పులివెందులలాగా రాష్ట్రమంతటా తయారు చేస్తానని ఆయన అంటుండేవాడు. 25 నియోజకవర్గాల్లో ఏకగ్రీవాలు చేసుకోవాలని ప్రయత్నించారు.

నా రాజకీయ జీవితంలో ఏ నాడూ హత్యకు హత్యే సమాధానంగా వ్యవహరించలేదు. కక్ష రాజకీయాలకు వెళితే రావణకాష్టంగా మారుతుంది. తప్పు చేసిన వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలను. చట్టపరంగా శిక్షిస్తాం. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రతీకారం తీర్చు కుంటామంటే సమస్యలు వస్తాయి. నేరగాళ్లకు ఒకే హెచ్చరిక చేస్తున్నా. మొన్నటి వరకు అధికారం అండతో నేరాలు ఘోరాలు చేశారు. ఇక సాగవని గట్టిగా సభ ద్వారా హెచ్చరిస్తున్నా.

మదనపల్లి ఆర్డీఓ ఆఫీసు ఫైళ్లు తగలబెట్టారు. ఎన్నికల ఫలితాలు రాకముందు తాడేపల్లిలోని సీఐడీ ఆఫీసులో ఫైళ్లు అన్నీ తగలబెట్టారు. ఎన్నికలయ్యాక పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఫైళ్లను కరకట్టపైన తగలబెట్టారు. నిన్న సాక్షాత్తు మదనపల్లి సబ్ కలెక్టరు ఆఫీసులో 22ఏ, అసైన్డ్ భూముల రికార్డులు తగలబెట్టారు. ప్రాథమిక దర్యాప్తులో షార్ట్ సర్క్యూట్ కాదు ఉద్దేశపూర్వకంగా కాల్చేశారని తేలింది.

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి విచ్చలవిడిగా పెరిగాయి. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం తప్పేమీ కాదు. ఆత్మకూరులో ఉన్నపళంగా కొన్ని కుటుంబాలను బహిష్కరణ చేస్తే పరామర్శించడానికి నాకు ఐదు ఏళ్లు సాధ్యం కాలేదు. వినుకొండలో హత్య జరిగిన ప్రదేశానికి జగన్ వెళ్తుంటే మేము అభ్యంతరం చెప్పలేదు. అదీ వాళ్లకు మాకు ఉన్న తేడా.

గవర్నర్ వచ్చే సమయంలో ఆయనకు అడ్డంపడి గొడవ చేస్తున్నారంటే అది ఏవిధంగా సంస్కారమో నాకు అర్థం కావడం లేదు. ఫేక్ రాజకీయాలను సహించం. అబద్ధాలు చెప్పి రాజకీయాలు చేయాలంటే ఉపేక్షించం. మేము అధికారంలోకి వచ్చాక 36 మందిని చంపామని చెప్పారు. 36మంది పేర్లు ఇమ్మంటే ఇవ్వలేదు.

మళ్లీ ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ని ప్రమోట్ చేసుకోవాలి. పెట్టుబడులు పెట్టే పరిస్థితులు లేదు. పెట్టుబడులు పెట్టేందుకు కొంతమంది రావడానికి ముందుకొచ్చినా ఇంకా సమస్యలున్నాయి. రాష్ట్ర అప్పులు రూ.10లక్షల కోట్లకు పెరిగాయి. అప్పు కట్టాలి, వడ్డీ కట్టాలి, మళ్లీ అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి. గత ప్రభుత్వ విధ్వంసంతో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితులన్నీ చూసి భయపడి పారిపోవటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా లేదు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసే బాధ్యత మాది. ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ వస్తాం.

నేను వెళ్లేటప్పుడు సెక్యూరిటీ కోసం ఒక నిమిషం ట్రాఫిక్ ఆపితే చాలు. నేను ఐదు నిమిషాలు లేటైతే నష్టమేమీ లేదు. ముఖ్యమంత్రి వచ్చాడని హంగామా చేసి మళ్లీ పరదాలు కట్టడం, చెట్లు నరికేయడం, రెడ్ కార్పెట్ వేయడం చేయొద్దని చెప్తాను, చెప్తున్నా.

974 కిలోమీటర్ల తీరప్రాంతం రాష్ట్రానికి ఉంది. పోర్టులు, ఏర్పాటు చేసుకోవాలి. రాత్రికి రాత్రే అన్నీ అయిపోతాయని చెప్పలేం.

మొట్టమొదటిసారి కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి తగిన గుర్తింపు వచ్చింది. వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇచ్చారు. మొదటిసారి ప్రకాశం జిల్లాను కూడా ఇందులో పొందుపరచడం సంతోషం. సూపర్ సిక్స్ తప్పకుండా అమలు చేస్తాం. మొదటి సంతకం ఐదు అంశాలపై పెట్టాను. మెగా డీఎస్సీ.. 16,350 ఉద్యోగాలకు సంతకం చేశాం. వీలైనంత తొందరల్లో ప్రక్రియ పూర్తి చేస్తాం.

పింఛన్లు రూ.3000 నుంచి రూ.4000, వికలాంగులకు రూ.న.3000 నుంచి రూ.6000 పెంచాం. వాలంటీర్లు లేకపోతే పింఛన్ల పంపిణీ అసాధ్యమన్నారు. కానీ సాధ్యమని నిరూపించాం.

అన్నా క్యాంటీన్లలో రూ.5కే భోజనం, ఆగస్టు 15 నుంచి ప్రారంభిస్తాం. కనీసం వంద క్యాంటీన్లు ప్రారంభిస్తాం. తరువాత దశలో మిగిలిన క్యాంటీన్లు ఓపెన్ చేస్తాం. స్కిల్ సెన్సెస్.. దేశంలో ఎక్కడా చేయని విధంగా చేయబోతున్నాం. స్కిల్ సెన్సెస్ ఎందుకు చేయలేమన్న పట్టుదలతో నేను, పవన్ కలిసి రూపొందించాం.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్.. ఇది భయంకరమైన చట్టం. ఒక దుర్మార్గుడు అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులకు కూడా ఏవిధంగా రక్షణ ఉండదో ఆ చట్టం చెబుతుంది. దీన్ని కూడా రద్దు చేస్తూ మొదటి సంతకం చేశాం. రాష్ట్రాభివృద్ధే ఏకైక లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ముందుకు సాగుతుంది. ■



# కేంద్ర బడ్జెట్ 2024 -

ప్రస్తుత అర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైల్వేకు రూ. 2.62 లక్షల కోట్లు కేటాయింపులు జరిపినట్లు కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. రైల్వేలో భద్రతా వ్యవస్థల మెరుగు, కవచ్ ఇన్‌స్టలేషన్ కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. బడ్జెట్లో రైల్వేకు సంబంధించిన కేటాయింపులపై విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్లో రైల్వేకు ఎప్పుడూ లేనివిధంగా రూ. 2,02,200 కోట్లు కేటాయించినట్లు అశ్వనీ వైష్ణవ్ చెప్పారు. ఇందులో రూ. 1.08 లక్షల కోట్లు రైల్వే భద్రతకు వినియోగించనున్నట్లు తెలిపారు. పాత ట్రాకుల స్థానే కొత్తవి ఏర్పాటు, సిగ్నలింగ్ వ్యవస్థ మెరుగు, ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్ ర్మాణం, కవచ్ వ్యవస్థ ఇన్‌స్టలేషన్ ఇందులో ఉన్నాయన్నారు. అన్నింటిలోకల్లా కవచ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఇటీవలే కవచ్ 4.0కు ఆమోదం లభించిందని, ఇన్‌స్టలేషన్ త్వరతగతిన చేపడతామని వెల్లడించారు.

## ప్రాచీన స్థలాలకు పర్యాటక గుర్తింపు

దేశంలోని ప్రాచీన స్థలాలు, పుణ్యక్షేత్రాలను ప్రపంచ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ప్రకటించారు. ఉద్యోగ కల్పన, పెట్టుబడులు, ఇతర రంగాలు ఆర్థిక పరిపుష్టత సాధించేందుకు పర్యాటక రంగానికి పెద్దపేట వేస్తున్నట్లు తెలిపారు. బీహార్‌లోని గయలో విష్ణుపాద్ టెంపుల్ కారిడార్, బోధ్ గయలోని మహాబోధి టెంపుల్ కారిదార్లను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతారు. బౌద్ధులు, జైనుల మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన బీహార్‌లోని రాజ్‌గర్‌ను అభివృద్ధి చేస్తారు. ఇక్కడి జైన్ టెంపుల్ కాంప్లెక్స్‌లో 20వ తీర్థంకరుని మునిసారత్ దేవాలయముంది. సప్తర్షులకు గుర్తుగా చెబుతున్న బ్రహ్మకుండ్ ఇక్కడే ఉంది. ప్రపంచ ప్రఖ్యాత నలందా ప్రాంతాన్నీ అభివృద్ధి చేసేందుకు కంకణబద్ధులై ఉన్నట్టు ఆర్థిక మంత్రి వెల్లడించారు. దేవాలయాలకు, హస్తకళలకు, వన్యప్రాణి అభయారణ్యాలకు, సహజ ప్రకృతి సౌందర్యానికి నెలవైన ఒడిసా అందాలను అభివృద్ధి చేసేందుకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తుంది. తూర్పు రాష్ట్రాలైన బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి 'పూర్వోదయ' ప్లాన్ అనుసరిస్తారు. మానవ వనరుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక అవకాశాలను మెరుగు పరచడం ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేందుకు ఆయా రాష్ట్రాలను ఇంజిన్‌గా తయారు చేస్తారు. అమృత్‌సర్- కోల్‌కత్తా పారిశ్రామిక కారిడార్‌ను 'గయ' కేంద్రంగా అభివృద్ధి చేస్తారు. తద్వారా ప్రాచీన సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన కేంద్రాలను అధునిక ఆర్థిక వ్యవస్థ భవిష్యత్ కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి ఓ నమూనాగా ఉంటుంది. ఢిల్లీ కేంద్రంగా 46వ ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో కేంద్ర మంత్రి పర్యాటక రంగానికి ఊతమిచ్చే ప్రకటనలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## మైనర్లకోసం 'ఎన్‌పీఎస్-వాత్సల్య'

తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చిన్నప్పటినుంచి పింఛను పథకంలో పెట్టుబడులు పెట్టొచ్చని కేంద్రమంత్రి బడ్జెట్‌లో వెల్లడించారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం పొదుపు చేసేలా సరికొత్త అవకాశం కల్పించింది. ఈమేరకు కొత్త పింఛను విధానంలో మార్పులు చేసింది. పెన్షన్ పథకంలో మైనర్లనూ చేర్చేలా 'ఎన్‌పీఎస్-వాత్సల్య'ను ప్రారంభించనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పథకంతో మైనర్ల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు పిల్లల పేర్లపైనా పెట్టుబడులు పెట్టొచ్చు. మేజర్ అయిన తర్వాత వారి ఖాతా ఆటోమేటిక్‌గా సాధారణ ఎన్‌పీఎస్ అకౌంట్‌గా మారుతుంది. దీని సాయంతో ప్లాన్ పూర్తయిన తర్వాత స్థిర ఆదాయం లభిస్తుంది. ఇక ఈ బడ్జెట్లో ఉద్యోగుల సామాజిక భద్రతా ప్రయోజనాలను మెరుగుపర్చేలా ఎన్‌పీఎస్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చారు. ప్రైవేటు కంపెనీలు తమ ఉద్యోగి ఎన్‌పీఎస్ ఖాతాలో నిధులు జమ చేస్తున్నట్లయితే ఆ సంస్థలు పన్ను రాయితీ పొందేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం యాజమాన్యాలు తమ ఉద్యోగుల ఎన్‌పీఎస్‌కు తమ వాటాగా చెల్లించే మొత్తం (మూలవేతనం-డీఏ)పై 10 శాతం వరకు పన్ను మినహాయింపు వర్తిస్తోంది. తాజా బడ్జెట్‌లో దీనిని 14 శాతానికి పెంచారు. కొత్త పన్ను విధానం ఎంచుకున్న ఉద్యోగులకూ తమ ఎన్‌పీఎస్ వాటాలపై పన్ను మినహాయింపు పొందొచ్చని నిర్మలమ్మ ప్రకటించారు. ప్రైవేటురంగంలో పనిచేసే ఉద్యోగులు లేదా ప్రభుత్వరంగ బ్యాంకుల్లో పనిచేసే వారు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకుంటే వారు తమ ఎన్పీఎస్ వాటాపై 14 శాతం వరకు పన్ను రాయితీని పొందొచ్చని తెలిపారు.

# మొబైల్స్ చీప్.. మదర్‌బోర్డులు కాస్ట్లీ!



కేంద్ర బడ్జెట్లో కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు, పెంపు ప్రతిపాదనలతో రిటైల్ మార్కెట్లో ఆయా వస్తువుల ధరలపై ప్రభావం పడనుంది. పలు క్యాన్సర్ ఔషధాలు, మొబైల్ ఫోన్లపై కస్టమ్స్ సుంకాన్ని భారీగా తగ్గిస్తున్నట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీంతో రిటైల్ మార్కెట్లోలో వీటి ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. కేంద్రం నిర్ణయంతో బంగారం, వెండి, లెదర్ వస్తువులు, సీఫుడ్ చౌకగా లభించనున్నాయి. మొబైల్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు, ఛార్జర్లపై బేసిక్ కస్టమ్స్, సుంకాన్ని తగ్గించడంతో వినియోగదారులకు స్మార్ట్‌ఫోన్ల ధరలు తగ్గే అవకాశముంది. ఈ చర్యను మేడిన్ ఇండియా మాన్యుఫాక్చరింగ్ రంగానికి శుభసూచికంగా పేర్కొంటున్నారు.. గత ఆరేళ్లలో మొబైల్ ఫోన్ల దేశీయ ఉత్పత్తి, ఎగుమతుల్లో గణనీయమైన వృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. క్యాన్సర్ రోగులకు ఉపశమనం కలిగిస్తూ చికిత్సకు వాడే మూడు రకాల ఔషధాల ధరలు తగ్గేలా చర్యలు తీసుకుంది. బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని 6 శాతానికి తగ్గించారు. రిటైల్ డిమాండ్ పెరిగితే స్మగ్లింగ్ అరికట్టాలన్నది ఆలోచన. ప్లాటినమ్‌పైనా 6.5 శాతం కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తూ నిర్మలా సీతారామన్ బడ్జెట్లో ప్రతిపాదించారు. సీ ఫుడ్ రొయ్యలు, చేపల మేతపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని 5శాతానికి తగ్గించారు. సౌర విద్యుత్ సంబంధిత భాగాలపై సుంకాన్ని పొడిగించకూడదని కేంద్రం ప్రతిపాదించింది. లెదర్, ఫుట్‌వేర్‌పై కస్టమ్స్ సుంకం తగ్గించడంతోపాటు ఫెర్రోనికెల్, బ్లిస్టర్ కాపర్‌వంటి మినరల్స్‌పై బేసిక్స్ కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తూ ప్రతిపాదించారు. మెడికల్, సర్జికల్, డెంటల్ ఎక్స్-రే యంత్రాల తయారీకి వినియోగించే ఎక్స్‌రే ట్యూబ్లు, ఫ్లాట్ ప్యానెల్ డిటెక్టర్లపై 15 శాతం నుంచి 5 శాతానికి బీసీడీని తగ్గించారు. అణు, పునరుత్పాదక ఇంధనం, అంతరిక్షం, రక్షణ, టెలికమ్యూనికేషన్స్, హైటెక్ ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో కీలకమైన లిథియం, కాపర్, కోబాల్ట్ వంటి 25 అరుదైన ఖనిజాలపై కస్టమ్స్ సుంకం పూర్తిగా మినహాయింపు లేదా తగ్గింపునకు నిర్మలా సీతారామన్ బడ్జెట్లో ప్రతిపాదించారు.

### ప్రియమయ్యే వస్తువులివే..!

కంప్యూటర్ మదర్ బోర్డులపై 5 శాతం దిగుమతి సుంకాన్ని పెంచాలని కేంద్రం బడ్జెట్లో ప్రతిపాదించింది. దీంతో ఆయా వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉంది. అమ్మోనియం నైట్రేట్, నాన్ బయో డీగ్రేడబుల్ ప్లాస్టిక్పై కస్టమ్స్ సుంకాన్ని 10 శాతానికి పెంచారు. దీంతో ఆయా వస్తువుల ధరలు పెరిగే అవకాశముంది. దిగుమతి చేసుకున్న గార్డెన్ అంబ్రెల్లాలు, లేబొరేటరీల్లో ఉపయోగించే రసాయనాలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ పెంచడంతో వీటి ధరలు మరింత ప్రియం కానున్నాయి. పాలీ వినైల్ క్లోరైడ్ ఫ్లెక్స్ ఫిల్మ్‌లపై బీసీడీని పెంచారు. ఫ్లెక్స్ బ్యానర్లు, ఫ్లెక్స్ షీట్లతో పర్యావరణం, ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉన్నందున వీటిపై 10శాతంగా ఉన్న సుంకాన్ని 25 శాతానికి పెంచారు.

## రైల్వేకు రూ.2.62 లక్షల కోట్లు

### కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడి

ఢిల్లీ (చైతన్య రథం): ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైల్వేకు రూ. 2.62 లక్షల కోట్లు కేటాయింపులు జరిపినట్లు కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. రైల్వేలో భద్రతా వ్యవస్థల మెరుగు, కవచ్ ఇన్‌స్టలేషన్ కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. బడ్జెట్లో రైల్వేకు సంబంధించిన కేటాయింపులపై విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్లో రైల్వేకు ఎప్పుడూ లేనివిధంగా రూ. 2,02,200 కోట్లు కేటాయించినట్లు అశ్వనీ వైష్ణవ్ చెప్పారు. ఇందులో రూ. 1.08 లక్షల కోట్లు రైల్వే భద్రతకు వినియోగించనున్నట్లు తెలిపారు. పాత ట్రాకుల స్థానే కొత్తవి ఏర్పాటు, సిగ్నలింగ్ వ్యవస్థ మెరుగు, ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్ ర్మాణం, కవచ్ వ్యవస్థ ఇన్‌స్టలేషన్ ఇందులో ఉన్నాయన్నారు. అన్నింటిలోకల్లా కవచ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఇటీవలే కవచ్ 4.0కు ఆమోదం లభించిందని, ఇన్‌స్టలేషన్ త్వరతగతిన చేపడతామని వెల్లడించారు.



2014లో రైల్వేకు రూ. 35 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, ఇప్పుడు ఆ మొత్తం రూ. 2.62 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. 2014కు ముందు గడిచిన 60 ఏళ్లలో 20 వేల కిలోమీటర్ల మేర రైల్వేమార్గం విద్యుదీకరించగా.. గడిచిన పదేళ్లలోనే 40వేల కిలోమీటర్లను పూర్తి చేశామన్నారు. 2014లో సగటున రోజుకు 4 కిలోమీటర్ల మేర ట్రాకుల నిర్మాణం జరగ్గా.. ఇప్పుడు సగటున రోజుకు 14.5 కిలోమీటర్ల ట్రాకులు నిర్మితమవుతున్నాయని చెప్పారు. మధ్యతరగతిని దృష్టిలో పెట్టుకుని ఒక్కో రైలులో మూడింట రెండొంతులు సాధారణ కోచ్‌లు, ఒకవంతు ఏసీ కోచ్‌లు ఉండేలా చూస్తున్నట్లు వైష్ణవ్ చెప్పారు. జనరల్ కోచ్‌లకు ఉన్న డిమాండ్ దృష్ట్యా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2,500 అదనపు జనరల్ కోచ్‌లను అందుబాటులోకి తీసుకురానున్నామని, మరో 10వేల సాధారణ కోచ్ల తయారీ చేపట్టనున్నామని చెప్పారు. ఈ రెండింటికీ బడ్జెట్లో కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. యూపీఏ హయాంలో రైల్వే పరిధిలో 4.11 లక్షల కోట్ల ఉద్యోగాలు కల్పించగా.. మోదీ హయాంలో గడిచిన పదేళ్లలో 20 శాతం అధికంగా ఉద్యోగ కల్పన జరిగిందని అశ్వనీ వైష్ణవ్ వివరించారు.



# పేదల సొంతింటి కలకు చేయూత

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పట్టణాల్లో నివసించే పేదలు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలల సాకారానికి భారీగా నిధుల కేటాయింపునకు ప్రతిపాదించారు. ఇందుకోసం ఉద్దేశించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకానికి ఐదేళ్లకు రూ. 2.2 లక్షల కోట్లు మేర సాయాన్ని బడ్జెట్లో ప్రతిపాదించారు. దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పథకంకింద 3 కోట్ల అదనపు ఇళ్లను ప్రకటించామని, ఇందుకోసం బడ్జెట్‌లో అవసరమైన కేటాయింపులు చేస్తున్నట్లు తెలిపారు. పీఎం ఆవాస్ యోజన 2.0లో భాగంగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడితో కోటిమంది పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాల గృహావసరాలను తీర్చేందుకు ఆర్థిక సాయం, వడ్డీ రాయితీలు కల్పించనున్నట్లు నిర్మలమ్మ వెల్లడించారు.



దేశంలో రెంటల్ హౌసింగ్ మార్కెట్లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం విధానాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అద్దె ఇళ్ల లభ్యతని పెంచడంతోపాటు పారదర్శకత, నాణ్యత పెంపుపై దృష్టిసారిస్తామన్నారు. పారిశ్రామిక కార్మికులకు డార్మిటరీ తరహా వసతితో అద్దె గృహాలను పీపీపీ విధానంలో నిర్మిస్తామన్నారు. దేశంలో 30 లక్షల జనాభా పైబడిన ఎంపిక చేసిన నగరాల్లో వీక్లీ హాట్ (వారాంతపు అంగళ్లు) లేదా స్ట్రీట్ ఫుడ్ హబ్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

### మహిళల పేరిట కొనే ఆస్తులపై స్టాంప్ డ్యూటీ తగ్గింపు

మహిళలపేరిట కొనుగోలుచేసే ఆస్తులపై సుంకాన్ని మరింతగా తగ్గించడంపై కేంద్రం దృష్టిసారిస్తోంది. ఈ విధానాన్ని పట్టణాభివృద్ధి పథకాల్లో భాగంగా చేయనుంది. పన్ను ప్రయోజనాలకు సంబంధించి ఆధార్ నెంబర్ స్థానంలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీని వినియోగించే పద్ధతిని నిలిపివేయాలని నిర్మలమ్మ ప్రతిపాదించారు. భారీ స్టాంప్ డ్యూటీ వసూలు చేసే రాష్ట్రాలను తగ్గించేలా సూచిస్తామని.. మహిళలు కొనుగోలు చేసే ఆస్తులపై సుంకాలను మరింతగా తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

> పారిశ్రామిక రంగానికి ఊతమిస్తూ.. దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు కస్టమ్స్ డ్యూటీపై భారీగా కోతలు విధించారు. ఫలితంగా ఎలక్ట్రానిక్, విలువైన లోహాలు, కీలక ఔషధాల ధరలు కొంతమేరకు తగ్గనున్నాయి. మరికొన్ని వస్తువులపై మాత్రం ఈ డ్యూటీని పెంచారు. గత కొన్నేళ్లుగా నగలు, వజ్రాల ఎగుమతి వ్యాపారులు ప్రభుత్వానికి చేస్తున్న డిమాండ్ ఇప్పుడు నెరవేరింది. బంగారంపై ఉన్న బేసిక్ కస్టమ్స్ డ్యూటీని ఈసారి బడ్జెట్లో తగ్గించారు. పుత్తడి, వెండి వస్తువులు, కడ్డీలపై కస్టమ్స్ డ్యూటీని 6 శాతానికి కుదించారు. దీనికి 5 శాతం అగ్రికల్చర్ ఇన్ఫ్రా అండ్ డెవలప్మెంట్ సెస్ అదనం. దీంతో పుత్తడిపై చెల్లించే మొత్తం పన్ను 11 శాతం అవుతుంది. గతంలో కస్టమ్స్ డ్యూటీ 10 శాతంగా ఉండేది. అగ్రిసెస్‌తో కలిపి 15 శాతం చెల్లించాల్సి వచ్చేది. తాజా సవరణతో బంగారం పై చెల్లించే పన్ను 11 తగ్గింది.



# కేంద్ర బడ్జెట్ 2024 - 25

# వ్యవ'సాయ'ంగా రూ.1.52 లక్షల కోట్లు!



కేంద్రబడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం లభించింది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు కేటాయించింది. మధ్యంతర బడ్జెట్ పథకాలను కొనసాగిస్తూనే -కొత్త విధానాలకు శ్రీకారం చుట్టారు. సాగు ఉత్పాదకత పెంపే లక్ష్యంగా కేటాయింపులు చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో రైతు సమస్యలు, సాగు విధానాలపై పెద్దఎత్తున చర్చ జరగడం తెలిసిందే. ఈనేపథ్యంలో ఆర్థిక మంత్రి నిర్మలమ్మ సాగురంగానికి ప్రాధాన్యమిచ్చినట్టు కనిపిస్తోంది. ఇక -ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని, అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాల దిశగా వ్యవసాయ పరిశోధనల ప్రోత్సాహాన్ని కేంద్రం ప్రకటిస్తూ, తగిన నిధులు అందజేస్తామని ప్రకటించారు. ప్రైవేటురంగాన్ని సైతం ఇందులో భాగస్వామ్యం చేయనున్నారు. ఆయా రంగాల్లోని నిపుణులు, ప్రభుత్వ అధికారులు నిరంతర పర్యవేక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే -వాతావరణ మార్పులను తట్టుకోగలిగే 109 రకాల అధిక దిగుబడి వంగడాల విడుదలనూ కేంద్రం ప్రకటించింది.

### సహజ సాగులోకి కోటి మంది

రానున్న రెండేళ్లలో కోటిమంది రైతులను సహజ సేద్యంవైపు ప్రోత్సహిస్తామని ప్రకటించారు. వారి ఉత్పత్తులకు బ్రాండింగ్, సర్టిఫికేషన్ ఇస్తారు. శాస్త్ర, సాంకేతిక సంస్థలు, గ్రామ పంచాయతీల ద్వారా దీన్ని అమలు చేయనుంది. అలాగే 10వేల బయో ఇన్‌పుట్ రీసోర్స్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇక -పప్పు ధాన్యాలు, నూనెగింజల సాగులో స్వయంసమృద్ధి సాధించడమే లక్ష్యంగా కేంద్రం పలు చర్యలు ప్రకటించింది. వీటి ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్‌ను మరింత బలోపేతం చేస్తారు. అలాగే -కూరగాయల ఉత్పత్తికి భారీ క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని కేంద్రం తెలిపింది. అధిక వినియోగం ఉండే ప్రాంతాల సమీపంలో వీటిని నెలకొల్పుతామని పేర్కొంది. కూరగాయల సేకరణ, నిల్వ, మార్కెటింగ్ కోసం ప్రత్యేక సరఫరా వ్యవస్థలను ఏర్పాటుచేసేలా అంకుర సంస్థలు, సహకార సంఘాలు, రైతు సంఘాలను ప్రోత్సహిస్తామని ప్రకటించింది. రొయ్యల సాగు కేంద్రాల నెట్‌వర్క్ ఏర్పాటుకు నాబార్డు ద్వారా ప్రత్యేక ఆర్థికసాయం అందజేస్తామని కేంద్రం తెలిపింది. -సహకార రంగం సర్వతో ముఖాభివృద్ధి కోసం జాతీయ సహకార విధానాన్ని తీసుకొస్తామని బడ్జెట్లో కేంద్రం ప్రకటించింది. గ్రామీణ ఆర్థికం, ఉపాధి కల్పన అవకాశాలను వేగవంతం చేయడమే దీని లక్ష్యం.

### మౌలిక సదుపాయాలకు

# పెద్దపీట

మౌలిక సదుపాయాలకు కేంద్రం బడ్జెట్లో రూ.11 11 లక్షల కోట్లు కేటాయించింది. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్లో మాదిరిగానే.. రూ.11.11 లక్షల కోట్లు మూలధన వ్యయాలకు కేటాయించింది. మౌలిక సదుపాయాల కల్పనలో ప్రైవేటు పెట్టుబడులు ప్రోత్సహించేందుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్మలమ్మ వెల్లడించారు. అందుకు అనుగుణంగా విధానాలు, నిబంధనలు రూపొందిస్తారు. వచ్చే ఐదేళ్లలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయనుంది. ఇందులో భాగంగా రూ.11,11,111 కోట్లు మూలధన వ్యయానికి వెచ్చిస్తున్నట్లు ప్రకటించారు. ఇది జీడీపీలో 3.4 శాతంతో సమానం. అభివృద్ధి ప్రణాళికలకు లోబడి మౌలిక సదుపాయాల కల్పనపై రాష్ట్రాలు దృష్టి సారించేలా ప్రోత్సహిస్తారు. ఇందులో భాగంగా రూ.1.5 లక్షల కోట్లు వడ్డీరహిత దీర్ఘకాలిక రుణ సదుపాయాన్ని అందివ్వనున్నట్లు చెప్పారు. పీఎం గ్రామ్ సడక్ యోజన నాలుగో దశను తీసుకొస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. గ్రామీణ ప్రాంత రహదారులు, అసోం వరద నివారణ, సంబంధిత ప్రాజెక్టులకు దీనికింద సాయం అందిస్తారు.

# గ్రామీణ భూములకు 'భూ-ఆధార్'..

భూ సంస్కరణల్లో భాగంగా వివిధ రాష్ట్రాల్లోని గ్రామీణ భూములకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య (భూ ఆధార్)ను కేటాయించాలని, పట్టణ భూ రికార్డులను డిజిటైజేషన్ చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. భూ సంస్కరణలు తీసుకొచ్చేందుకు రాష్ట్రాలతో కలిసి కేంద్రం పని చేస్తుంది. వచ్చే మూడేళ్లలో పూర్తి చేసేందుకు వీలుగా అవసరమైన ఆర్థిక సాయాన్ని కేంద్రం అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో భూపరిపాలన, ప్రణాళిక, నిర్వహణ, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ప్లానింగ్, ఉప చట్టాల రూపకల్పన బాధ్యతలను ఈ మూడేళ్లలో రాష్ట్రాలు నెరవేర్చాల్సి ఉంటుందని నిర్మలా సీతారామన్ స్పష్టంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలను ప్రస్తావిస్తూ.. అన్ని భూములకు యూనిక్ ల్యాండ్ పార్సెల్ ఐడెంటిఫికేషన్ నంబర్ (యూఎల్పీఐఎన్) లేదా భూ ఆధార్ నెంబరును కేటాయించడం. భూమ్యాప్‌ను డిజిటైజేషన్ చేయడం, ప్రస్తుత యాజమానులకు అనుగుణంగా మ్యాపులను సబ్ డివిజన్లుగా విభజించడం, భూ రికార్డులు రూపొందించి.. సంబంధిత రైతులను వాటికి అనుసంధానించడం తదితర పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనివల్ల లబ్ధిదారులకు నేరుగా ప్రభుత్వ పథకాలు అందించేందుకు, వ్యవసాయ సేవలను మెరుగుపరుచుకొనేందుకు వీలుంటుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇక పట్టణ ప్రాంతాల్లోని భూముల విషయానికొస్తే జీఐఎస్ మ్యాపింగ్ ఆధారంగా భూములను డిజిటైజ్ చేయడం. రికార్డుల నిర్వహణ, అప్‌డేషన్, ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ కోసం ప్రత్యేక ఐటీ ఆధారిత వ్యవస్థను అభివృద్ధి చేయడం తదితర కార్యకలాపాలు పూర్తి చేయాల్సి ఉంటుంది.




### దిగిరానున్న

# బంగారం..

పారిశ్రామిక రంగానికి ఊతమిస్తూ.. దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు కస్టమ్స్ డ్యూటీపై భారీగా కోతలు విధించారు. ఫలితంగా ఎలక్ట్రానిక్, విలువైన లోహాలు, కీలక ఔషధాల ధరలు కొంతమేరకు తగ్గనున్నాయి. మరికొన్ని వస్తువులపై మాత్రం ఈ డ్యూటీని పెంచారు. గత కొన్నేళ్లుగా నగలు, వజ్రాల ఎగుమతి వ్యాపారులు ప్రభుత్వానికి చేస్తున్న డిమాండ్ ఇప్పుడు నెరవేరింది. బంగారంపై ఉన్న బేసిక్ కస్టమ్స్ డ్యూటీని ఈసారి బడ్జెట్లో తగ్గించారు. పుత్తడి, వెండి వస్తువులు, కడ్డీలపై కస్టమ్స్ డ్యూటీని 6 శాతానికి కుదించారు. దీనికి 5 శాతం అగ్రికల్చర్ ఇన్ఫ్రా అండ్ డెవలప్మెంట్ సెస్ అదనం. దీంతో పుత్తడిపై చెల్లించే మొత్తం పన్ను 11 శాతం అవుతుంది. గతంలో కస్టమ్స్ డ్యూటీ 10 శాతంగా ఉండేది. అగ్రిసెస్‌తో కలిపి 15 శాతం చెల్లించాల్సి వచ్చేది. తాజా సవరణతో బంగారం పై చెల్లించే పన్ను 11 తగ్గింది. అగ్రిసెస్ సెస్‌లో ఎలాంటి మార్పూ లేదు. ఇక ప్లాటినమ్, పల్లాడియం, ఓస్మియుమ్, రుథేనియం, ఇరీడియం పై 15.4 శాతంనుంచి 6.4 శాతా నికి తగ్గించారు. ఈ నిర్ణయంతో భారత్‌నుంచి పుత్తడి ఆభరణాల ఎగు మతులు పెరుగుతాయని ఆశిస్తు న్నారు. తక్కువకు ముడ బంగారం కొనుగోలు చేసి. దేశీయంగా దానికి అదనపు విలువను జోడించి విక్రయించే అవకాశాలు మెరుగయ్యాయి.

# చిన్న పరిశ్రమలకు పెద్ద ఊరట



సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకుని ఉత్పాదక రంగానికి ఊతమివ్వాలనే లక్ష్యంతో బడ్జెట్లో కీలక నిర్ణయాలను ప్రకటించారు. భారత్ ఆర్థిక వ్యవస్థ ఐదు ట్రిలియన్ డాలర్లను తాకాలంటే తయారీ రంగం ఊపందుకోవాల్సిందే. ఇందులో భాగంగా పరిశ్రమలు యంత్రాలు, పరికరాల కొనుగోలుకు ఎటువంటి హామీ, థర్డ్ పార్టీ గ్యారంటీ లేకుండానే టర్మ్ లోన్లు ఇవ్వనున్నారు. ఎంఎస్ఎంఈ క్రెడిట్ రిస్క్‌ను ఎదుర్కొనేందుకు రుణ హామీ పథకాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయనుంది. ప్రతి దరఖాస్తుదారుడికి సెల్ఫ్ ఫైనాన్స్ గ్యారంటీ ఫండ్ ద్వారా రూ.100 కోట్ల వరకు హామీ లభిస్తుంది. కాకపోతే రుణగ్రహీత ముందుగా కొంత గ్యారెంటీ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఏటా తగ్గుతున్న రుణంపై వార్షిక గ్యారంటీ ఫీజు మొత్తాన్ని కట్టాలి. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఎంఎస్ఎంఈ రుణ అర్హతను మదింపు చేసే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. నష్టాలు, ఆర్థిక ఒత్తిళ్లలో ఎంఎస్ఎంఈలు ఉన్నవేళ అవి నిరర్థక సంస్థలుగా మారకుండా బ్యాంకు రుణాలు అందించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ముద్రా రుణాల పరిమితిని ఈసారి బడ్జెట్లో పెంచారు. ప్రస్తుతం ఇవి రూ.10 లక్షలు ఉండగా దీనిని 20 లక్షలకు చేర్చారు. గతంలో తరుణ్ కేటగిరిలో రుణాలను చెల్లించిన వారికి ఇది వర్తిస్తుంది.

ఎంఎస్ఎంఈలకు వర్కింగ్ క్యాపిటల్‌లో సమస్యలు రాకుండా ట్రేడ్స్ (ట్రేడ్ రిసీవబుల్స్ ఎలక్ట్రానిక్ డిస్కౌంటింగ్ సిస్టమ్) వాడుకొనే ప్రామాణిక స్థాయిని రూ.500 కోట్ల నుంచి రూ.250 కోట్లకు కుదించారు. ఈ మార్పుతో 22 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, 7,000కు కంపెనీలను ట్రేడ్స్ ప్లాట్‌ఫామ్ వాడుకొనే అవకాశం ఏర్పడింది.

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలను మరింత విస్తరించనుంది. మరో మూడేళ్లలో అన్ని ఎంఎస్ఎంఈ క్లస్టర్లకు చేరువ చేయనున్నారు. ఈ ఏడాది 24 బ్రాంచ్‌లు ప్రారంభించనున్నారు. దీంతో 245 ప్రధాన క్లస్టర్లలో 168చోట్లకు చేరిన ట్లవుతుంది. అలాగే దేశవ్యాప్తంగా 50 ఇరాడియేషన్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. నాణ్యమైన. సురక్షితమైన పరీక్షా విధానాలను బలోపేతం చేయనున్నారు. దీంతోపాటు నాబ్ గుర్తించిన 100 ఆహార నాణ్యత, సురక్షిత పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయను న్నారు. ప్రభుత్వ-ప్రైవేటు రంగ సహకారంతో ఈ కామర్స్ ఎక్స్‌పోర్ట్స్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తులను వేగంగా అమ్ము కోవడానికి ఇది ఉపయోగపడనుంది. దేశంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వాతావరణాన్ని బలోపేతం చేసేందుకు జన్ విశ్వాస్ బిల్లు 2.0ను తెచ్చేందుకు ప్రభుత్వ కృషిచేస్తుంది.



# కేంద్ర బడ్జెట్ 2024 - 25

పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా నగరాల్లో మెరుగైన సేవలు అందించ దం.. పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం.. వీధి వ్యాపారాలకు అండగా నిలవడం.. వీటిపై ఈ బడ్జెట్లో కేంద్రం దృష్టిసారించింది. టౌన్ ప్లానింగ్ స్కీమ్స్‌ను ఉపయో గించి ప్రధాన నగరాలకు అనుకుని ఉన్న ప్రాంతాలను క్రమంగా అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించింది. నగరాలను వృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆర్థిక, ట్రాన్సిట్ ప్రణాళిక ఆధారంగా ఈ లక్ష్యాన్ని సాధిస్తామని వెల్లడించారు. సుమారు 100 నగరాల్లో పెట్టుబడులకు సిద్ధంగా పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు ఉండే ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రి యల్ పార్క్‌ల అభివృద్ధికి సహకారం ఇస్తామని తెలిపారు. ఇందు కోసం రాష్ట్రాలు, ప్రైవేటు రంగం సహాయం తీసుకుంటామని వెల్లడించారు.

# ఉద్యోగ కల్పనే లక్ష్యంగా 'పీఎం ప్యాకేజీ'



కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్లో ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధిపై ఉద్యోగాల సృష్టిని ప్రోత్సహించేందుకుగానూ యాజమాన్యాలకూ ఉపశమనాలు ప్రకటించింది. వేతనం సహా ఈపీఎఫ్ చందా ద్వారా వీటిని అందించేందుకు సిద్ధమైంది. ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 'ప్రధానమంత్రి ప్యాకేజీ కింద మూడు కొత్త పథకాలను ప్రవేశపెట్టారు. మొదటి పథకంలో -తొలిసారి ఉద్యోగంలో చేరేవారికి నెల వేతనం కేంద్రమే అందిస్తుంది. సంఘటిత రంగంలోని అన్ని సెక్టార్లకు దీన్ని వర్తింప చేస్తారు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద మూడు వాయిదాల్లో చెల్లిస్తారు. గరిష్టంగా రూ.15 వేల వరకు అందచేస్తారు. దాదాపు 210 లక్షల మందికి దీని ద్వారా ప్రయోజనం చేకూరే అవకాశం ఉందని కేంద్రం ప్రకటించింది. తయారీ రంగంలో అదనపు ఉపాధి కల్పనే లక్ష్యంగా రెండో పథకాన్ని తీసుకొచ్చారు. తొలిసారి ఉద్యోగులతో పాటు ఉద్యోగాలు కల్పించే యాజమాన్యాలకూ ప్రోత్సాహకాలు ప్రకటించారు. ఉద్యోగుల భవిష్యనిధి కంట్రిబ్యూషన్ ద్వారా దీన్ని అందజేయనున్నారు. ఉద్యోగం కల్పించిన నాటినుంచి నాలుగేళ్ల వరకు ఈ ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. దాదాపు 30 లక్షలమందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. గరిష్టంగా రూ.లక్ష వేతనం ఉన్నవారికి దీన్ని వర్తింపజేస్తామన్నారు. ఇక మూడోవది -అదనంగా ఉద్యోగాలు కల్పించిన యాజమాన్యాలకు రెండేళ్ల పాటు రూ.3,000 వరకు ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్‌ను రీయంబర్స్ చేయడం. ఈ పథకంవల్ల 50 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా.

## మహిళా ఉద్యోగులకు హాస్టళ్లు..

పరిశ్రమల సహకారంతో మహిళా ఉద్యోగులకు ప్రత్యేక హాస్టళ్లు, శిశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని నిర్మలమ్మ ప్రకటించారు. తద్వారా ఉద్యోగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని అశాభావం వ్యక్తం చేశారు. అలాగే పరిశ్రమల భాగస్వామ్యంతో మహిళల కోసం ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాలను చేపడతామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమల సహకారంతో నైపుణ్య శిక్షణ కోసం ప్రధానమంత్రి ప్యాకేజీ కింద నాలుగో పథకాన్ని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఐదేళ్ల వ్యవధిలో 20 లక్షలమంది యువతకు నైపుణ్య శిక్షణనిస్తామన్నారు. 1,000 ఐటీఐలను హబ్ అండ్ స్పోర్ మోడల్ కింద ఉన్నతీకరిస్తామని వెల్లడించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు చేస్తామని తెలిపారు. కొత్త కోర్సులను కూడా ప్రవేశపెడతామని ప్రకటించారు. ఇక -ప్రభుత్వ పథకాలు, విధానాల ద్వారా ఎలాంటి ప్రయోజనం పొందని యువత కోసం ప్రత్యేక చర్యలను ప్రకటించింది. దేశీయ విద్యా సంస్థల్లో ఉన్నత విద్య కోసం తీసుకునే రూ.10 లక్షల వరకు రుణాలకు ఆర్థిక సాయం అందజేయనుంది. దీని కింద ఏటా లక్ష మంది విద్యార్థులకు రుణ మొత్తంపై మూడు శాతం వడ్డీ రాయితీ ఇచ్చే ఈ-వోచర్లు అందజేస్తామని ప్రకటించింది.

# బడ్జెట్ వేళ ఈసారి తెలుపు రంగు చీరకట్టు

న్యూఢిల్లీ: వరుసగా ఏడోసారి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలుపు, మెజెంటా రంగు చీరలో మెరిశారు. చేనేత చీరలంటే మక్కువ చూపిం చే నిర్మలమ్మ ఈసారి కూడా హ్యాండ్లూమ్ శారీనే ఎంచుకున్నారు. 2019లో తొలిసారి ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నిర్మలమ్మ.. అప్పటినుంచి ఏటా బడ్జెట్ రోజున తాను ధరించే చీరల విషయంలో ఏదో ఒక ప్రత్యేకత ఉండేలా చూసుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ సమయంలో కాంతా చీరలో కళగా కన్పించారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్టకు ప్రతీకగా 'రామా బ్లూ రంగు చీర ధరించారు. ఈ టస్సర్ పట్టు చేనేత చీరపై గోధుమ రంగులో బెంగాలీ సంస్కృతిని ప్రతిబింబించే ఎంబ్రాయిడరీ ఉంది. 2023లో బ్రౌన్ రంగులో టెంపుల్ బోర్డర్లో ఉన్న ప్రకాశవంతమైన ఎరుపు చీరతో కనిపించారు. 2022లో మెరూన్ రంగు చీరను ధరించారు. ఇది కూడా ఒడిశాకు చెందిన చేనేత చీరే. ఆ రంగు దుస్తుల్లో ఆమె చాలా సాదాసీదాగా కనిపించారు. ఇది ఆమె నిరాడం బరతకు నిదర్శమని విశ్లేషకులు వ్యాఖ్యానించారు. 2021లో ఎరుపు-గోధుమ రంగు కలగలిసిన భూదాన్ పోచంపల్లి చీరలో కనిపించారు. తెలంగాణకు చెందిన ఈ పోచంపల్లిని సిల్క్ సిటీ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. 2020లో నీలం రంగు అంచులో పసుపుపచ్చ-బంగారు వర్ణంలో ఉన్న చీర కట్టులో మెరిశారు. ఈ రంగు శ్రేయస్సు, సమృద్ధిని సూచిస్తుంది. అలాగే 'ఆస్పిరేషనల్ ఇండియా' థీమ్‌కు అనుగుణంగా దీనిని ధరించారు.



2019లో మంగళగిరి గులాబీ రంగు చీర కట్టుకున్నారు. ఆ సమయంలో బడ్జెట్ పత్రాలు తెచ్చే సూట్ కేస్ స్థానంలో బహీ ఖాతాతో మీడియా ముందుకువచ్చారు.

ఏటా బడ్జెట్ రోజున ధరించే చీరల విషయంలో ఏదో ఒక ప్రత్యేకత ఉండేలా ఆమె చూసుకుంటారు. దేశ సంస్కృతీ సంప్రదా యాలను ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరలంటే ఎంతోమంది మహిళలకు ఆసక్తి.

# వేతన జీవులకు ఊరట

బడ్జెట్లో వేతన జీవికి స్వల్ప ఊరటనిస్తూ కొత్త పన్ను విధానంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొన్ని మార్పులు చేశారు. పన్ను శ్లాబుల్లో మార్పుతో పాటు స్టాండర్డ్ డిడక్షన్ విషయంలో ఊరటనిచ్చారు. ప్రస్తుతం స్టాండర్డ్ డిడక్షన్ రూ.50 వేలుగా ఉండగా ఆ మొత్తాన్ని రూ.75 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. స్టాండర్డ్ డిడక్షన్ మొత్తాన్ని 50 శాతం పెంచినట్లయ్యింది. దీనివల్ల రూ.17,500 వరకు పన్ను ఆదా చేసుకోవచ్చని నిర్మలమ్మ ప్రకటించారు. పాత పన్ను విధానంలో మాత్రం ఎలాంటి మార్పు లూ చేయలేదు. కొత్త పన్ను శ్లాబులు 2024 ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తాయి. 2025-26 మదింపు సంవత్సరంలో ఈ విధానంలో ఊరట పొందొచ్చు. కొత్త పన్ను విధానంలో రూ.3 లక్షల వరకు ఎలాంటి పన్నూ ఉండదు. గతంలో రూ.3-6 లక్షల శ్లాబులో 5 శాతంగా పన్ను ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని రూ.7 లక్షలకు పెంచారు. ఆ మేర శ్లాబుల్లో స్వల్ప మార్పు చేశారు. గతంలో రూ.6-9 లక్షల శ్లాబుకు 10 శాతం పన్ను ఉండేది. అది కూడా రూ.7-10 లక్షలకు మారింది. దీంతో రూ.10 లక్షల వార్షికాదాయం ఉన్న వారికి 10 శాతం పన్ను వర్తించనుంది. ఈ మార్పులు పాత పన్ను విధానం ఎంచుకునే వారికి వర్తించవు. పెన్షనర్లకు ఇదే తరహా ఊరట కల్పించారు. పెన్షనర్లకు రూ.15 వేలుగా ఉన్న స్టాండర్డ్ డిడక్షన్ రూ.25 వేలకు పెంచారు.

## కొత్త శ్లాబులు ఇలా..

సున్నానుంచి రూ.3 లక్షల వరకు పన్ను సున్నా. రూ.3-7 లక్షల వరకు 5 శాతం పన్ను. రూ.7-10 లక్షల వరకు 10 శాతం పన్ను. రూ.10-12 లక్షల వరకు 15 శాతం పన్ను. రూ.12-15 లక్షల 20 శాతం పన్ను. రూ.15 లక్షల పైన 30 శాతం పన్ను.

# 100 నగరాల్లో ప్లగ్ అండ్ ప్లే పార్కులు

పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా నగరాల్లో మెరుగైన సేవలు అందించ దం.. పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం.. వీధి వ్యాపారాలకు అండగా నిలవడం.. వీటిపై ఈ బడ్జెట్లో కేంద్రం దృష్టిసారించింది. టౌన్ ప్లానింగ్ స్కీమ్స్‌ను ఉపయో గించి ప్రధాన నగరాలకు అనుకుని ఉన్న ప్రాంతాలను క్రమంగా అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించింది. నగరాలను వృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆర్థిక, ట్రాన్సిట్ ప్రణాళిక ఆధారంగా ఈ లక్ష్యాన్ని సాధిస్తామని వెల్లడించారు. సుమారు 100 నగరాల్లో పెట్టుబడులకు సిద్ధంగా పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు ఉండే ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రి యల్ పార్క్‌ల అభివృద్ధికి సహకారం ఇస్తామని తెలిపారు. ఇందు కోసం రాష్ట్రాలు, ప్రైవేటు రంగం సహాయం తీసుకుంటామని వెల్లడించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ కింద 12 ఇండస్ట్రియల్ పార్కులు మంజూరు చేశారు. 30 లక్షల జనాభా పైబడిన 14 నగరాల్లో ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్‌మెంట్ ప్రణాళిక అంటే నివాసాలు, వ్యాపారకేంద్రాలు, ఆహ్లాద ప్రదేశాలకు రవాణా సదుపాయాలకు నడక దూరం మాత్రమే ఉండటం దీని ప్రత్యేకత. రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్థిక సంస్థల భాగస్వామ్యంతో 100 నగరాల్లో నీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించేలా చూస్తారు. పీఎం స్వనిధి కింద ఎంపిక చేసిన నగరాల్లో 100 ప్రత్యేక వారాంతపు సంతలు లేక స్ట్రీట్ ఫుడ్ హబ్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

## నేను తప్పు చేసినా

# చర్యలు తీసుకోండి



- అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేయాలి
- వైసీపీ విధ్వంస పాలనలో ఖజానా ఖాళీ అయింది
- రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబుతో కలిసి పనిచేస్తాం
- అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

అమరావతి(చైతన్యరథం): తాను తప్పు చేసినా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కోరారు. రాష్ట్ర భవిష్యత్తు,పునర్నిర్మాణం కోసం జనసేన పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ఆయన అసెంబ్లీలో ప్రసంగించారు.ఎందరో మహానుభావులు తెలుగు నేలపై జన్మించారని, వారందరి స్ఫూర్తితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లామని పిలుపునిచ్చారు. "వైకాపా పాలనతో రాష్ట్ర ఖజానా ఖాళీ కావడంతో పాటు పోలవరం, అమరావతి ఆగిపోయాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయి. సహజ వనరులు దోపిడీకి గురయ్యాయి. పెట్టుబడులు కూడా రాకుండా చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు వంటి సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడి ఆధ్వర్యంలో కలిసి పనిచేస్తాం. ఎవరూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ వద్దు. అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేయాలి. తప్పు చేస్తే జనసేన వారిపైనా చర్యలు ఉంటాయి. నేను తప్పు చేసినా చర్యలు తీసుకోవాలి" అని కోరారు.

# 'నాడు- నేడు' పనులపై సమగ్ర విచారణ

- అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ ప్రకటన
- గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యావ్యవస్థ నాశనం
- తొలి ఏడాది ఒక్కొక్కటిగా ప్రక్షాళన చేస్తామని వెల్లడి



అమరావతి(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం చేపట్టిన 'నాడు-నేడు' పనులపై సమగ్ర విచారణ చేయిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. శాసన సభ రెండో రోజు సమావేశాల్లో భాగంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం చేపట్టిన 'నాడు- నేడు' పనుల్లో భారీగా అవినీతి జరిగిందని తెదేపా ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్,ధూళిపాళ్ల నరేంద్ర, ఏలూరి సాంబశివరావు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తమకు కావాల్సిన వాళ్లకు టెండర్లు కట్టబెట్టారని, పొన్నూరులో పనులు చేయకుండానే డబ్బులు డ్రా చేశారని సభ దృష్టికి తీసుకొచ్చారు. పాత భవనాలకే రంగులు వేసి బిల్లులు పెట్టారన్నారు. స్కూళ్లలో బాగున్న నాపరాయి ఫ్లోరింగ్ తీసివేసి గ్రానైట్ వేశారని దీని కోసం అంచనా వ్యయం పెంచి దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. పనులు అయ్యాక కూడా పాఠశాలల్లో టాయిలెట్లు ఘోరంగా ఉన్నాయని వివరించారు. స్పందించిన మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని తెలిపారు. 'నాడు-నేడు'పై ప్రభుత్వం విచారణ చేపడుతుందని తెలిపారు. గతంలో నాసిరకం పనులు ఎందుకు చేపట్టారు? పనులు ఎందుకు సరిగా జరగలేదు? అనే అంశాలపై ఆరా తీస్తామన్నారు. "ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మారుస్తాం. అందుకే మెగా డీఎస్సీ వేశాం. ఉపాధ్యాయుల సంఖ్యను పెంచుతాం. వైకాపా ప్రభుత్వం ఉపాధ్యాయులను అన్ని రకాలుగా ఇబ్బంది పెట్టింది. ఆ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యావ్యవస్థ పూర్తిగా దెబ్బతింది.తొందరపాటు నిర్ణయాలు కాకుండా ఒక పద్ధతి ప్రకారం అన్నీ చేస్తాం.తొలి ఏడాదిలో కేజీ టు పీజీ వ్యవస్థ ప్రక్షాళన చేపడతాం" అని తెలిపారు.

# రాష్ట్రంలో మొదలైన ప్రజా పరిపాలన



- ప్రజా సమస్యల పరిష్కారామే నా తొలి ప్రాధాన్యత
- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పర్యటించిన బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజా పరిపాలన మొదలైందని, ప్రజా సమస్యల పరిష్కారామే నా తొలి ప్రాధాన్యత అని ప్రజలు తమ సమస్యలు నేరుగా తన దృష్టికే తీసుకురావచ్చునని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజా సమస్యలు గాలికొదిలేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నియోజకవర్గంలో పలు పనులు పెండింగ్‌లో ఉండటంతో పాటు సమస్యలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోయాయని అన్నారు. మంగళవారం సాయంత్రం నియోజకవర్గ పరిధిలోని 61వ డివిజన్ శాంతినగర్ మసీద్ ఏరియా పార్క్ నందు డివిజన్ సమస్యలు తెలుసుకునేందుకు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... వైసీపీ ఐదేళ్ల పాలనలో విజయవాడలో ఎక్కడ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని, కనీసం పారిశుద్ధ్యం పనులు చేపట్టకపోవడంతో పరిసరాలన్నీఅపరిశుభ్రంగా మారాయన్నారు.కాలనీల్లో ఉన్న చిన్న చిన్న పార్కుల్లో సైతం నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో కొందరు ఆకతాయిలు వాటిని అడ్డగా చేసుకుని గంజాయి, మత్తుపదార్థాలు సేవిస్తూ ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నాడు వైసీపీ నాయకులే గంజాయిని పెద్దఎత్తున పెంచిపోషించారని, గంజాయి,డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు ఎన్డీయే ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేస్తామని, ప్రజల ప్రాణాలకు ఆస్తులకు ఎటువంటి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత కార్పొరేషన్ అధికారులతో పాటు ప్రజలపై ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పార్కులను తిరిగి వినియోగంలోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా బొండా ఉమా హామీ ఇచ్చారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా తాగునీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నీటిని కాచి చల్లార్చిన తీసుకోవాలని సూచించారు. మురుగు నీరు ప్రవహించే ప్రాంతాల్లో తాగునీటి పైపులు ఉంటే వాటినిగుర్తించి తొలగించాలని అధికారులకు బొండా ఉమామహేశ్వరరావు సూచించారు.ఈ కార్యక్రమంలో 61వ డివిజన్ అధ్యక్షులు రాష్ట్ర దుర్గారావు,సీఎచ్ శ్రీనివాస్‌రావు, అమ్మారావు, దాసరి ఉదయ్‌శ్రీ, దాసరి కనకారావు,ఆకుల సూరి,చింతల దుర్గా ప్రసాదు,డి.ఫణికుమార్,వలివేటి శ్రీను, అన్నాబత్తుల శ్రీను, షరీఫ్, శివకుమార్, రమణయ్య, సాంబ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో స్వచ్ఛంద భాగస్వామ్యాన్ని స్వాగతిస్తాం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కరూర్ వైశ్య బ్యాంక్ ప్రతినిధుల భేటీ



అమరావతి (చైతన్యరథం): గ్రామాల అభివృద్ధిలో ప్రముఖ సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, ప్రవాస భారతీయుల స్వచ్ఛంద భాగస్వామ్యాన్ని స్వాగతిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు.వారు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానికులకూ బాధ్యత కల్పించే అంశంపైన ఆలోచన చేస్తున్నామన్నారు.

మంగళవారం సాయంత్రం కరూర్ వైశ్య బ్యాంక్ ఎమ్.డి. మరియు సిఈఓ శ్రీ బి.రమేష్ బాబు భేటీ అయ్యారు. కరూర్ వైశ్య బ్యాంక్ తరపున రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం తమిళనాడులోని కరూర్ జిల్లా మనవాడి అనే గ్రామంలో తాము చేస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. జల వనరుల సంరక్షణ, పచ్చదనం పెంపు, గ్రామీణులకు పాడి పరిశ్రమలో చేయూత, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు, సోలార్ విద్యుత్ ద్వారా ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు లాంటివి అక్కడ చేపట్టమనీ, ఇక్కడ కూడా అలాంటివి చేపట్టగలమనీ తెలిపారు.

ఇదే విషయంపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను అందించాలని, గ్రామాల అభివృద్ధి కోసం ముందుకు వచ్చేవారికి తప్పకుండా సహకారం ఇస్తామని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఈ సమావేశంలో కరూర్ వైశ్య బ్యాంక్ ప్రతినిధులు ఎన్.మురళీకృష్ణ, కె.వి.ఎస్. ప్రసాద్ పాల్గొన్నారు.

# వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం

### జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల హర్షం | సీఎం చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు



అమరావతి(చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చి ప్రత్యేక సాయం చేస్తామని ప్రకటించడంపై జిల్లా మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి, విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణరెడ్డి, బి.ఎన్.విజయ్‌కుమార్, ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎం.ఎం.కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# సాయం.. సంతోషం

కేంద్రం మంచిమాట చెప్పింది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చింది. [illegible]

## మాటకు మాట



వినుకొండ హత్యోదంతంలో అబద్ధాలతో ఎదురుదాడులు చేస్తున్నారు విజయసాయి రెడ్డి



[illegible]

## దిక్కుమాలిన జగన్..

# దిక్కుమాలిన ధర్నాలు!

నీరుకొండ ప్రసాద్

[illegible]



మా కుటుంబానికి ఉన్న 1.7 ఎకరాలను మునిస్వామి, మునియప్ప అనే వ్యక్తులు



కబ్జా చేశారు. మేము వారికి పొలం అమ్మకుండానే అమ్మేశామని మోసం చేసి వేధిస్తున్నారు. పెద్దలతో, అధికారులతో అడిగిస్తే కోర్టు ద్వారా అడగండి. లేదంటే డబ్బులు చెల్లిస్తేనే పొలం ఇస్తానని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. మాకు మీరే న్యాయం చేయాలి.

**-లక్ష్మీదేవి, కమ్మగుట్టపల్లి**

మీవద్ద ఉన్న ఆధారాలు నాకు ఇవ్వండి. అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా



చూస్తా. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పాలనలో పేదవారి భూములు కబ్జాకు గురయ్యాయి. ఇలాంటి వారందరికీ ప్రత్యేక కోర్టుల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి కంకణబద్దులై ఉన్నారు. ధైర్యంగా ఉండండి. న్యాయం జరుగుతుంది.

**- భువనేశ్వరి**

# కుప్పానికి తరచూ వస్తా

- మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా
- సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు
- అధికారం కాదు... మీ ప్రేమాభిమానాలే శాశ్వతం
- కమ్మగుట్టపల్లి మహిళలతో భువనమ్మ ముఖాముఖి

కుప్పం, కమ్మగుట్టపల్లి (చైతన్య రథం): 'అధికారం శాశ్వతం కాదు. అధికారం ఉందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేందుకు మీరు సహకరించారని నేను ఇక్కడకు రాలేదు. మా కుటుంబంపై మీరు 40 ఏళ్లుగా చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ప్రతిఫలంగా ఏదోఒకటి చేయాలనే ఉద్దేశంతో మీ ముందుకొచ్చాను' అని కుప్పం నియోజకవర్గం కమ్మగుట్టపల్లి గ్రామ మహిళలతో నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా గుడిపల్లి మండలం కమ్మగుట్టపల్లి మహిళలతో భువనేశ్వరి ముఖాముఖి నిర్వహించారు. 2024 ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చేందుకు కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్త, ఓటరుకు భువనేశ్వరి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ -వైనాట్ 175 అన్నవాళ్లకు రాష్ట్ర ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పారు. అరాచకాలు, దౌర్జన్యాలతో అధికారాన్ని చేజిక్కించు కోవాలనుకున్న వారికి ప్రజలు మౌనంగా ఓటుతో సమాధానమిచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో ఎప్పటికీ సత్యం, ధర్మం, నిజాయితీ, నిజమే గెలుస్తుం దని రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో రుజువు చేశారు. కుప్పం ప్రజలు తమపై ఎన్ని అక్రమ కేసులు బనాయిం చినా, ఎంత వేధించినా, ఎంత భయపెట్టినా ఎవరికీ తలొగ్గకుండా ధైర్యంగా నిలబడి టీడీపీ జెండాను ఎగరేశారు. చంద్రబాబును 53రోజులు జైల్లో నిర్బంధిం చినప్పుడు కుప్పం మహిళలు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలు చంద్రబాబుకు అండగా నిలబడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు చూపించిన చొరవ నాలో కదలిక తీసుకొచ్చింది. ఆ ధైర్యంతోనే నేను 'నిజం గెలవాలి' కార్యక్రమంతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాను. ఆ పర్య టనలో చంద్రబాబుపై మహిళలకున్న అభిమానం, ఆప్యాయత తెలుసుకున్నాను. నేను నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా కుప్పం వచ్చినప్పుడు ఇక్కడి మహి ళలు నన్ను ఓ ఆడపడుచులా ఆదరించారు. ఆ సమ యంలో వాళ్లు చూపించిన ప్రేమాభిమానాలే నన్ను మరోసారి ఇక్కడికి తీసుకొచ్చాయి. ఇకనుంచి ప్రతి రెండు మూడు నెలలకు నేను కుప్పం వస్తాను. ప్రజా సమస్యలు తెలుసుకుంటాను. వాళ్లకు చేయగలిగిన సాయం చేస్తాను. ఎన్నికల ప్రచారం సమయంలో నేను చెప్పిన విధంగా కుప్పం నియోజకవర్గానికి 3 పెద్ద పరిశ్రమలు తెచ్చి, ఇక్కడి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చంద్రబాబును ఒప్పిస్తాను. చంద్రబాబు కూడా ఎన్నికల సమయంలో కుప్పం నియోజకవర్గానికి ఇచ్చిన ప్రత్యేక మ్యానిఫెస్టో అమలుకు కట్టుబడి ఉన్నారు. ఇచ్చిన హామీలకు మించి కుప్పం ప్రజలకు మేలు చేస్తారు. నారా లోకేష్ కుప్పం గడ్డ మీద నుండి పాదయాత్ర ప్రారంభించారు. ఆ సమయంలో మీరిచ్చిన ధైర్యం, చూపిన అభిమానంతో లోకేష్ తన పాదయాత్రను ఎన్ని అవాంతరాలు ఎదురైనా నిలబడి, పోరాడి విజయవంతంగా పూర్తి చేశారు. కుప్పంలో అభివృద్ధి కార్యక్రమాలకు చంద్రబాబు అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. నావంతు నేనుకూడా కుప్పం ప్రజలకు చేతనైన సహాయ,సహకారాలు అందిస్తాను. కుప్పం ప్రజలకు నేను, నా కుటుంబం అన్ని వేళలా అందుబాటులో ఉంటామని మాట ఇస్తున్నాను అని భువనేశ్వరి స్పష్టం చేశారు.

మా గ్రామాన్ని 15 ఏళ్లుగా ఎవరూ పట్టించుకోవడం లేదు. మా గ్రామంలో ఏ



సమస్య వచ్చినా పరిష్కారం కావడం లేదు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా న్యాయం జరగడం లేదు. అభివృద్ధి పనులు జరగడం లేదు. మా గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. మా గ్రామాన్ని అభివృద్ధి చేయండి.

**-ఉమ, జౌతిరత్నంపల్లి**

చంద్రబాబుకు, నాకు కుప్పం ప్రజలపై ప్రేమ, అభిమానం ఒకేలా ఉంటుంది. ఒక గ్రామం ఎక్కువ, ఒక గ్రామం తక్కువ



అనేది లేదు. అభివృద్ధి అవసరమైన ప్రతి గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. గ్రామాల్లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. అధికారులతో మాట్లాడి ప్రతి ఒక్కరి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం. మీ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం.

**- భువనేశ్వరి**





# మీ ప్రేమ శాశ్వతం

## కంచిబందార్లపల్లి గ్రామ దత్తతలో భువనమ్మ





అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌కు ఒకేవ్యక్తిని నాలుగుసార్లు సీఎంగా పంపిన మీ ప్రేమ చరిత్రలో శాశ్వతమని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆనందం వ్యక్తం చేశారు. కంచిబందార్లపల్లి గ్రామ దత్తతకు మంగళవారం వచ్చిన భువనమ్మ.. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. కుప్పంగడ్డ ముఖ్యమంత్రి అడ్డా అని మొన్నటి ఎన్నికల్లో రుజువు చేశారన్నారు. కుప్పంసహా 175కి 175 సీట్లు గెలుస్తామని చెప్పినవాళ్లకు కుప్పంలో అడుగుపెట్టే అవకాశం లేకుండా చేసిన మీ కృషి, పట్టుదల, అంకితభావం ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా చూశానన్నారు. వైనాట్.. అన్న వాళ్లకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేసిన రాష్ట్ర ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని భువనమ్మ అన్నారు. గడిచిన ఐదేళ్ల రాక్షస పాలనలో ఏపీ భయం గుప్పిట్లో వణికిపోయింది. స్వేచ్ఛగా మాట్లాడుకునే హక్కు కూడా లేకుండా ఆటవిక పాలన సాగించారని భువనమ్మ దుయ్యబట్టారు. కుప్పం నియోజకవర్గంలో వైసీపీ నేతలు రౌడీయిజం చెలాయించాలని చూసినా.. ఎక్కడికక్కడ ప్రాణాలు ఫణంపెట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకున్నారని గ్రామస్థులను అభినందించారు. కుప్పం నియోజకవర్గం మా కుటుంబానికి ఎంతో అండగా నిలబడింది. మీకు చంద్రబాబుతోపాటు నేనూ అండగా నిలబడాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. ప్రతి రెండు మూడు నెలలకోసారి వచ్చి, వీలున్నప్పుడల్లా కుప్పం నియోజకవర్గానికి చేయగలిగింది చేస్తానని, మిమ్మల్ని మరింత ముందుకు నడిపించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం కంచిబందార్లపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానని, గ్రామాన్ని నంబర్ 1 స్థానంలో పెట్టేందుకు కృషి చేస్తానన్నారు. చంద్రబాబు కుప్పం ప్రజల రుణం తీర్చుకోవాలని, జీవితాంతం చేసిన మంచి పనులు గుర్తుండిపోవాలనే స్థాయిలో ఆయన మీకోసం, మీ అభివృద్ధి కోసం ఆలోచిస్తున్నారని భువనమ్మ వివరించారు. ఈ విషయాలు మీతో పంచుకోవాలని, మా కుటుంబం తరపున, చంద్రబాబు తరపున, రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు చెప్పాలని వచ్చానన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా అందుబాటులో ఉంటాం. సమస్యలను పరిష్కరిస్తాం. మీ గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని మాటిచ్చారు.

### సల్లాపురెమ్మను దర్శించుకున్న భువనమ్మ:

కంచిబందార్లపల్లి గ్రామంలోని సల్లపురెమ్మను భువనమ్మ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు భువనేశ్వరికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. భువనేశ్వరికి ఆలయ అర్చకులు హారతి, తీర్థ ప్రసాదాలు అందించారు. అమ్మవారి శేష వస్త్రాన్ని భువనేశ్వరికి బహూకరించారు. అమ్మవారి దర్శనం అనంతరం కంచిబందార్లపల్లి గ్రామాన్ని భువనేశ్వరి దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు.

### బూత్ ఇన్చార్జి మురుగేష్‌కు బంగారు ఉంగరం

కంచిబందార్లపల్లి గ్రామంలోని 113వ బూత్‌లో అత్యధిక మెజార్టీ వచ్చిన సందర్భంగా బూత్ ఇన్చార్జి మురుగేష్‌కు కుప్పం టీడీపీ నేతలు బంగారు ఉంగరాన్ని బహూకరించారు. భువనమ్మ సమక్షంలో మురుగేష్‌కు బంగారు ఉంగరాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జి పీఎస్ మునిరత్నం నాయుడు తదితరులు అందించారు.

### గుత్తార్లపల్లి గ్రామంలో...

వైసీపీ పాలనలో ప్రజలకు చెందాల్సిన ఆస్తి, పథకాలను అందకుండా నామమాత్రపు పథకాలే అందించారని భువనమ్మ దుయ్యబట్టారు. చంద్రబాబు ప్రజలకు అందాల్సిన నిజమైన పథకాలను అందిస్తారని హామీ ఇచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమంలో నాపై చూపిన ప్రేమ, అభిమానమే మళ్లీ ఇక్కడికి వచ్చేలా చేసిందన్నారు. గత వైసీపీ పాలనతో ఏపీ 30ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా భూములు కబ్జాలకు గురయ్యాయన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి భూములు కొట్టేసేందుకు వైసీపీ ప్రభుత్వం ఎత్తుగడ వేసిందని, అలాంటి దుర్మార్గపు చట్టాన్ని చంద్రబాబు నేడు అసెంబ్లీలో రద్దు చేశారని వివరించారు. కుప్పం ప్రజలకు ఇచ్చిన ప్రత్యేక మ్యానిఫెస్టోను చంద్రబాబు అమలు చేస్తారన్నారు. రాష్ట్రమంతా చంద్రబాబు పాలనలో అభివృద్ధి చెంది దేశంలోనే మంచి పేరు సంపాదిస్తుందని ధైర్యంగా చెబుతున్నానని భువనమ్మ వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తారని, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి, డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలను రాష్ట్రవ్యాప్తంగా అందిస్తారన్నారు. నేడు ఏ ఫైల్ ముట్టుకున్నా వైసీపీ దోపిడీలు బయటపడుతున్నాయని అంటూ.. అవన్నీ సరిచేసి సంక్షేమాన్ని అందించడానికి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారన్నారు.



### కోటపల్లి గ్రామంలో ..

కురుక్షేత్ర యుద్ధంలా సాగిన 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వచ్చిందంటే అది చంద్రబాబుపై ప్రజలకున్న నమ్మకమని ఆయన సతీమణి భువనేశ్వరి ఆనందం వ్యక్తం చేశారు. కురుక్షేత్రంలో కీలకపాత్ర పోషించిన ప్రతి ఒక్క కార్యకర్త,వారి కుటుంబాలకు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు ఏం చెబుతారో అదే చేస్తారని, చంద్రబాబు ఏరోజూ అమలుకు సాధ్యంకాని హామీలు ఇవ్వలేదన్నారు. కుప్పం నియోజకవర్గంలో పరిశ్రలు తెచ్చి ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని భువనమ్మ మాటిచ్చారు. వ్యవస్థలను చక్కదిద్దేవరకూ రాష్ట్ర ప్రజలు ఓపికపట్టి చంద్రబాబుకు సహకరించాలని భువనమ్మ కోరారు.





చైతన్యరథం



# ఓఎన్‌డీసీ ప్రతినిధులతో సీఎం భేటీ

## - వివిధ ఉత్పత్తులకు డిజిటల్ కామర్స్ మార్కెట్ కల్పనపై చర్చ

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. డిజిటల్ కామర్స్ మార్కెట్‌ద్వారా ప్రజలకు వేగవంతమైన వృద్ధి సాధించే అంశంపై చర్చించారు. అయా ఉత్పత్తులనుడిజిటల్ కామర్స్, మార్కెట్ అవకాశాలు కల్పించడంపై ప్రధానంగా చర్చించారు. రైతులు, నేత కార్మికులు, కళాకారులు, డ్రైవర్లు, స్టార్టప్‌లు, చిన్న దుకాణదారులతో సహా వివిధ వర్గాల ప్రజల జీవితాలను మార్చుదానికి ఓఎన్‌డిసి ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకోవడంపై చర్చించారు. ఓఎన్‌డిసి ప్లాట్‌ఫారమ్ ఇ-కామర్స్ ద్వారా కొనుగోలుదారులు, విక్రేతలు సులభంగా అనుసంధానమయ్యేలా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. దీనిలో భాగంగా హార్టికల్చర్, ఆక్వా తదితర రంగాల ఉత్పత్తులను ఈ కామర్స్ ద్వారా అమ్మకాలు సాగించే అంశంపై ఈ సమావేశంలో చర్చించారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు

- ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు
- రెండు బిల్లులకు అసెంబ్లీ ఆమోదం



అమరావతి (చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం రెండు కీలక బిల్లులను శాసనసభ ముందుకు తీసుకొచ్చింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏపీ భూయాజమాన్య హక్కు చట్టాన్ని(ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022) రద్దు బిల్లును ప్రవేశపెట్టింది. అలాగే గత ప్రభుత్వం ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించగా తిరిగి ఎన్టీఆర్ పేరును పునరుద్ధరిస్తూ బిల్లు ప్రవేశపెట్టారు. ఈ రెండు బిల్లులకు సభఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభలో ప్రకటన చేశారు. తెలుగులోనే ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఒక్క ఆంగ్ల పదం కూడా వాడకుండా బిల్లులు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించడాన్ని సభ్యులు అభినందించారు.

# రెండు నెలల్లో విశాఖ యూజీడీ తొలిదశ పూర్తి

- మున్సిపల్ మంత్రి నారాయణ ఆదేశం
- 26న మరోసారి భేటీకి నిర్ణయం



అమరావతి (చైతన్య రథం): విశాఖ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ తొలిదశ పనులు సెప్టెంబరులోగా పూర్తి కావాలని మున్సిపల్ మంత్రి పి.నారాయణ ఆదేశించారు. విశాఖపట్నం యూజీడీ పనులపై అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో జరిగిన సమా వేశానికి జీవీఎంసీ అధికారులతోపాటు యూజీడీ పనులు చేస్తున్న టాటా ప్రాజెక్ట్స్ ప్రతినిధులు హాజరయ్యారు.. విశాఖపట్నంలోని పెందుర్తి, గాజువాక, మల్కాపురం ప్రాంతాల్లో రెండు ప్యాకేజీలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను చేపట్టారు. ఈ రెండు ప్యాకేజీల పనులను టాటా ప్రాజెక్ట్స్ సంస్థ దక్కించుకుంది. రెండు ప్యాకేజీల ద్వారా మురుగునీరు పారుదల కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణంతో పాటు రీసైక్లింగ్ వాటర్‌ను హెచ్‌పీసీఎల్, ఆర్ఐఎన్ఎల్‌కు సరఫరా చేసేలా ఒప్పందం చేసుకుంది. మొదటి ప్యాకేజీలో భాగంగా పెందుర్తి ప్రాంతంలో 226 కిలోమీటర్ల యూజీడీ పనులను 412 కోట్లతో చేపట్టింది. మొదటి ప్యాకేజిలో 46 ఎంఎల్‌డీ నీటిని రెండు సంస్థలకు సరఫరా చేయాల్సి ఉంది. ఇక రెండో ప్యాకేజిలో భాగంగా గాజువాక, మల్కాపురం ప్రాంతాల్లో 429 కిమీ మేర యూజీడీ పనులను రూ.530 కోట్లతో చేపట్టారు. రెండు ప్యాకేజిలకు సంబంధించిన పనులపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. కాంట్రాక్ట్ సంస్థ టాటా ప్రాజెక్ట్స్‌కు పెండింగ్ ఉన్న బిల్లులను త్వరితగతిన క్లియర్ చేయాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు. మొదటి ప్యాకేజి పనులను సెప్టెంబర్ నెలాఖరుకు పూర్తి చేయాలని టాటా ప్రాజెక్ట్స్ ప్రతినిధులను ఆదేశించారు. ఈనెల 26న మరోసారి ఉన్నతాధికారులతో ఈ అంశంపై చర్చించాలని మంత్రి నారాయణ నిర్ణయించారు. వచ్చేవారంలో విశాఖపట్నంలో పర్యటించి ప్రాజెక్ట్ పనులను స్వయంగా పరిశీలించాలని మంత్రి నారాయణ నిర్ణయించారు.

## ఓపికగా సమస్యలు విని..

# వినతులు స్వీకరించిన భువనమ్మ













అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి కుప్పం సెగ్మెంట్ నాలుగు రోజులు పర్యటనలో భాగంగా తొలిరోజు పర్యటన ఉత్సాహంగా సాగింది. ఉదయం బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్న భువనమ్మ కమ్మగుట్టపల్లి గ్రామం వద్ద నియోజకవర్గంలోకి ప్రవేశించారు. భువనమ్మకు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా భువనమ్మకు నియోజకవర్గ ప్రజలు సాదర స్వాగతం పలికారు. నియోజకవర్గ మహిళలు భువనమ్మకు హారతులు పట్టారు. కమ్మగుట్టపల్లిలో పూర్ణకలశాలు, మంగళవాయిద్యాలతో భారీ ర్యాలీతో మహిళలు స్వాగతించారు. కమ్మగుట్టపల్లి మహిళలతో నిర్వహించిన ముఖాముఖికి భారీ స్పందన లభించింది. మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై భువనమ్మ ఆరా తీశారు. అదేవిధంగా సమస్యలపై వినతిపత్రాలను తీసుకుని, ప్రజల సమస్యలను ఓపికగా విన్నారు. ప్రతి సమస్యను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కంచిబందార్లపల్లి గ్రామంలో నియోజకవర్గంలోనే అత్యధిక మెజార్టీ వచ్చిన కారణంగా భువనేశ్వరి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఆ గ్రామాన్ని నేడు దత్తత తీసుకున్నారు. అదేవిధంగా గుత్తార్లపల్లి, కోటపల్లి గ్రామాల్లోనూ భువనమ్మ మహిళలతో ముఖాముఖి నిర్వహించి ముచ్చటించారు. ప్రతి గ్రామంలో భువనమ్మకు నియోజకవర్గ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు అందించారు. మొదటి రోజు కుప్పం పర్యటనకు నియోజకవర్గ ప్రజల నుండి భారీ స్పందన లభించింది. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జి పీఎస్ మునిరత్నంనాయుడు, డాక్టర్ సురేష్, జనసేన, బీజేపీ నాయకులు కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించారు.

# జగన్‌ను ఉపేక్షించం!



- ఫిర్యాదులన్నీ గత పాలకుడి దాష్టీకంపైనే..
- బాధితులకు బాసటగా ప్రజా ప్రభుత్వం
- ప్రజాదర్బార్‌లో మంత్రి కొల్లు రవీంద్ర హామీ
- సమస్యలతో వచ్చిన వారికి తక్షణ పరిష్కారం
- తప్పుడు కేసులు, సమస్యలపై అధికారులకు ఫోన్
- తెదేపా కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన బాధితులు

అమరావతి (చైతన్య రథం): ప్రశ్నిస్తే కేసు, ఎదురిస్తే దాడి అన్నట్టు సాగిన జగన్‌రెడ్డి అరాచకాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని గనులు, భూగర్భ మరియు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పార్టీ సీనియర్ నాయకులు, జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. జగన్‌రెడ్డి అరాచక ఏలుబడిలో ఇబ్బందులు ఎదుర్కొన్న వందలాది బాధితులనుంచి మంత్రి వినతులు స్వీకరించారు. ఎక్కువగా భూఅక్రమాలు, గనులు మైనింగ్ దోపిడీలపైనే ఫిర్యాదులు రావడంపట్ల మంత్రి ఆశ్చర్యం వ్యక్తంచేశారు. తప్పులుచేసి తిరిగి కేసులు పెట్టినట్లు పలువురు బాధితులు పేర్కొనడంతో.. అక్కడికక్కడే అధికారులతో మంత్రి రవీంద్ర మాట్లాడారు. భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలం మత్స్యపురికి చెందిన మహిళ గల్ఫ్ దేశాల్లోని మస్కట్‌కు ఉద్యోగం కోసంవెళ్లి ఏడాదిగా అక్కడే చిక్కుకుపోయింది. ఆమెను తిరిగి స్వస్థలానికి రప్పించేందుకు ఎన్‌ఆర్‌ఐ టీడీపీ నేతలతో మాట్లాడి సమస్య వివరించారు. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

గురజాల నియోజకవర్గం పిడుగురాళ్లకు చెందిన కొమరగిరి శివమ్మ రెండో కుమారుడిని ఆమె కోడలు తన ప్రియుడితో కలిసి హత్య చేయించింది. కేసు నమోదు చేయకుండా పోలీసులు తాత్సారం చేస్తుండడంతో.. పల్నాడు జిల్లా ఎస్పీతో మంత్రి మాట్లాడి కేసు నమోదు చేయించారు. నిందితులను అరెస్టు చేయాలని ఆదేశించారు. పాలకొండ నియోజకవర్గం పరిధిలోని భామిని మండలి బాలేరు గ్రామ పంచాయతీలో వైసీపీ నాయకులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. ఏపీ నుండి ఇసుక ఒడిశాకు తరలించి అమ్ముకుంటున్నారు. దాన్ని ప్రశ్నించినందుకు తెలుగుదేశం నాయకుడు గోవిందరావు, అతని భార్య, కుటుంబీకులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. జిల్లా కలెక్టర్‌కు విషయం వివరించి అక్రమ ఇసుక తరలింపు అడ్డుకోవాలని, అక్రమ కేసుల విషయంలో చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

అదే సమయంలో నామినేటెడ్ పదవుల కోసం వచ్చిన పార్టీ కార్యకర్తల నుండి మంత్రి వినతులు స్వీకరించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిననాటి నుండి రాష్ట్రంలో నూతన అధ్యాయం మొదలైందన్నారు. గతంలో ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడే లేడన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసమేనని సమర్థ పాలనతో నిరూపించుకున్నారని వ్యాఖ్యానించారు. మంత్రులు ఎన్ని పనులున్నా, ఎంతటి సమస్యల్లోవున్నా ప్రతి రోజూ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని నిర్ణయించడం ప్రజలపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఇక్కడకు వచ్చిన వారిలో ఎక్కువమంది అక్రమ కేసుల బాధితులే ఉన్నారని, జగన్‌రెడ్డి ఎంతగా కక్ష సాధింపులకు పాల్పడ్డారో ఫిర్యాదులే చెబుతున్నాయని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజలకు సేవ చేయడానికే తాము ఉన్నామని, నిత్యం వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టితో పని చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.



# డిజైన్లలో జాప్యముండదు!



- పోలవరం ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీ ఛైర్మన్ ఓహ్రా
- అనుమతులు కోరిన మంత్రి రామానాయుడికి హామీ

అమరావతి (చైతన్య రథం): ఎన్డీయే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల డిజైన్లకు త్వరలోనే అనుమతులిస్తామని సీడబ్ల్యూసీ ఛైర్మన్ కుషేందర్ ఓహ్రా స్పష్టం చేశారు. ఢిల్లీలో మంగళవారం తన ఛాంబర్లో కలిసిన రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడితో సమావేశం అనంతరం ఓహ్రా ఈమేరకు హామీ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు సేఫ్టీకి రాజీ పడకుండా డిజైన్లకు త్వరితగతిన అనుమతులివ్వా లన్న మంత్రి విజ్ఞప్తికి కుష్వేందర్ సానుకూలంగా స్పందించారు. ఎన్డీఏ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమైన ప్రాజెక్టు విషయంలో ఎలాంటి జాప్యాలు ఉండవని ఓహ్రా స్పష్టం చేశారు. ఓహ్రాను లాంఛనంగా కలిసిన మంత్రి రామానాయుడు పుష్పగుచ్ఛంతో సత్కరించి జ్ఞాపికను అందించారు. అనంతరం ఓహ్రాకు మంత్రి రామానాయుడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రానికి ఎంత అత్యవసరమో వివరించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమయ్యేకొద్దీ ఏటా రూ.10వేల కోట్లమేర నష్టం వాటిల్లుతుందని వివరించారు. పంట ఆయకట్టు నష్టం రూ.3వేల కోట్లు, జల విద్యుదుత్పత్తి లేకపోవడం వల్ల రూ.3వేల కోట్లు, వరద సమయంలో గోదావరి జిల్లాల పంట నష్టం రూ.2వేల కోట్లు, ప్రాజెక్టు అంచనా విలువ పెరగడం వల్ల రూ.2వేల కోట్లు.. మొత్తంగా ఐదేళ్లలో రూ.50వేల కోట్లమేర నష్టం వాటిల్లినట్టు సీడబ్ల్యూసీ ఛైర్మన్‌కు మంత్రి రామానాయుడు వివరించారు. త్వరితగతిన ప్రాజెక్టు పూర్తి చేయగలిగితే ఈ నష్టాన్ని కొంతమేర నివారించవచ్చని మంత్రి వివరించారు. త్వరితగతిన పాజెక్టు పూర్తి చేస్తే రాష్ట్రానికి దేశానికీ బహుళ ప్రయోజనాలు కలుగుతాయన్నారు. మంత్రి రామానాయుడి వెంట జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు ఉన్నారు.



**సీఎం కృషికి నిదర్శనం:**

కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన ప్రాధాన్యం చంద్రబాబు కృషేనని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధానికి రూ.15 వేల కోట్ల నిధులు కేటాయింపుతోపాటు పార్లమెంట్ సాక్షిగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపూర్తయ్యేందుకు ఎన్డీఏ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హామీ ఇవ్వడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా విభజన చట్టంలోని అంశానికి సంబంధించి రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలోని ఏడు నియోజకవర్గాలతోపాటు ప్రకాశం జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పడం సంతోషమన్నారు. ఈ ప్రాధాన్యతల వెనుక చంద్రబాబు కృషి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, తెలుగుజాతికి మంచిరోజులు వచ్చాయని మంత్రి వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్రానికి జరిగిన నష్టం.. రాష్ట్ర విభజన కన్నా ఎక్కువన్నారు. గత ప్రభుత్వంలో జగన్ పలుమార్లు ఢిల్లీవెళ్లినా, 31మంది ఎంపీలున్నా కేంద్రనిధులు తెచ్చుకోలేక పోవడం చేతగానితనమేనని మంత్రి రామానాయుడు ఎద్దేవా చేశారు.

## వైసీపీ నేతల బెయిల్ పిటిషన్‌పై
# విచారణ వాయిదా

అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో వైసీపీ నేతల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు తదుపరి విచారణను ఆగస్టు 2కు వాయిదా వేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, తలశి ల రఘురాం, నేతలు దేవినేని అవినాష్, నందిగామ సురేష్ ముందస్తు బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా సజ్జల, ఆళ్ల రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లపై కూడా న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే దాడి కేసులో ఇప్పటివరకు వీరిద్దరినీ నిందితులుగా చేర్చలేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. నిందితులుగా చేర్చితే ఐదురోజుల ముందే సమాచారం ఇస్తామని ప్రభుత్వం న్యాయస్థానానికి వివరించింది. దీంతో వీరిద్దరి పిటిషన్లను హైకోర్టు డిస్పోజ్ చేసింది.



చైతన్యరథం

# హైటెన్షన్ తీగలు తగిలి ముగ్గురు విద్యార్థులు మృతి

- కనిగిరి మండలం పునుగోడు ఎస్సీ కాలనీలో ఘటన
- మంటల్లో కాలిపోయిన ముగ్గురు యువకుల మృతదేహాలు
- పునుగోడు చెరువును చూసేందుకు విద్యార్థులు వెళ్తుండగా ఘటన
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్... అధికారులపై ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం): తెగి కిందపడి ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలు తాకటంతో ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన ప్రకాశం జిల్లాలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కనిగిరి పట్టానికి చెందిన నజీర్, గౌతమ్, బాలాజీ అనే ముగ్గురు విద్యార్థులు విజేత జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నారు. రోజు మాదిరిగానే ఇంటి వద్ద నుంచి కాలేజ్‌కు అని బయలుదేరిన విద్యార్థులు కళాశాలకు వెళ్లకుండా కనిగిరి వెళ్లకుండా కనిగిరి సమీపంలోని పునుగోడు చెరువును చూసేందుకు ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. ఆ సమయంలో పునుగోడు ఎస్సీ కాలనీలో హైటెన్షన్ తీగలు కిందపడి ఉండటాన్ని గమనించని విద్యార్థులు ప్రమాదవశాత్తూ విద్యుత్ తీగలను తాకారు. ఈ విద్యుదాఘాతంలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. ప్రమాదంలో మంటలు చెలరేగి వారి మృతదేహాలు కాలిపోయాయి. ఈ విద్యుదాఘాతంలో బైక్ సైతం దగ్ధమైపోయింది. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలాస్థనికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విద్యుత్ అధికారులను పిలిపించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తోంది. ఉదయమే తెగి పడిన విద్యుత్ తీగలను గుర్తించిన స్థానికులు విద్యుత్ అధికారులకు తెలిపినప్పటికీ తీగలను సరి చేయకుండా నిర్లక్ష్యంగా అలాగే వదిలేసారు. ఫలితంగా ముగ్గురు విద్యార్థుల ప్రాణాలను విద్యుత్ అధికారులే బలి తీసుకున్నారని స్థానికులు మండిపడుతున్నారు. మృతులు ముగ్గురు పేద కుటుంబాలకు చెందినవారు.

## వరుస విద్యుత్ ప్రమాదాలపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం

రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న వరుస విద్యుత్ ప్రమాదలపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాల ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. చనిపోయిన వారికి రూ.5లక్షల పరిహారం ఇవ్వటం ముఖ్యం కాదని.. ప్రమాదాలు జరగకుండా చూసి ప్రజల ప్రాణాలు కాపాడటమే ముఖ్యమని తెలిపారు. విధుల్లో విద్యుత్ సిబ్బంది అలసత్వాన్ని ఏమాత్రం ఉపేక్షించబోనని తెలిపారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలకు వెనకాడబోమని మంత్రి హెచ్చరించారు. ప్రాణం ఎంతో విలువైనదిగా భావిస్తూ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. కనిగిరి విద్యుత్ షాక్ ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డితోనూ మాట్లాడారు. ఘటనలో యువకులు చనిపోవడం తనను కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకి అన్ని విధాలా అండగా ఉంటామని పేర్కొన్నారు.

# ఏపీకి అన్ని విధాలా తోడ్పడేలా కేంద్ర బడ్జెట్

### హర్షం వ్యక్తం చేసిన మాజీమంత్రి దేవినేని ఉమా



అమరావతి (చైతన్యరథం): కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన భారీ నిధులపై కేటాయించడం పట్ల మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఏపీకి అన్ని విధాలా తోడ్పడేలా బడ్జెట్ ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ ప్రతిపాదనలను చాలావరకు కేంద్రం ఆమోదించిందని, రాజధాని నిర్మాణానికి పెద్దమొత్తంలో నిధులు ఇవ్వడం వల్ల ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని చెప్పారు. రాష్ట్రానికి పన్నుల రూపేణా ఆదాయం పెరుగుతుందన్న ఆయన... నిధులు ఎలా వచ్చినా అది రాష్ట్రానికి ఎంతో ఉపయోగమని వివరించారు. రాష్ట్రం ఆర్థికంగా ఎంతో కూరుకుపోయిందని అందుకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం ఈ నిధులు ఎంతో అవసరమని, ఏజెన్సీల ద్వారా వచ్చే నిధులు కొన్ని అప్పు రూపేణా అయినా దాదాపు 30 ఏళ్ల తర్వాతే తీర్చేదని చెప్పారు. అది అప్పటికీ అంత భారమేమీ కాదని స్పష్టం చేశారు. వివిధ ఏజెన్సీల నుంచి వచ్చే అప్పును కేంద్రం తన పూచీకత్తుతో ఇస్తుందని తెలిపారు. మరికొంత గ్రాంట్ కూడా కలిసి ఉంటుందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు ఇన్ని నిధులిస్తామని చెప్పకపోయినా పూర్తి చేసే బాధ్యత తమదేనని కేంద్రం చెప్పిందని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

## బోటులో చేపల వేటపై శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

విజయవాడ(చైతన్యరథం): టిండాల్ కం డ్రైవర్ కోర్సు 73వ బ్యాచ్‌లో శిక్షణ పొందు టకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మత్స్యశాఖ అదనపు సంచా లకులు టి.సుమలత ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. సెప్టెంబరు 1 నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందని, ఏడాది పాటు శిక్షణ ఉంటుందని వివరించారు. ఆధునిక సాంకేతిక పద్ధతులతో యంత్రపు నావ/బోటులో చేపల వేటపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తుకు సంబంధిత సర్టిఫికెట్ల జెరాక్స్ కాపీలతో జత పరిచి ఆగస్టు 10వ సాయంత్రం 5 గంటల లోగా ఆయా జిల్లాల మత్స్య శాఖ అధికారి కార్యాలయంలో నేరుగా, లేక పోస్టల్ ద్వారా పంపించవచ్చునని సూచించారు. ఆగస్టు 23వ ఉదయం 10 గంటలకు రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ, జగన్నాథపురం, కాకి నాడ-2 కార్యాలయంలో అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.

# పోలీసుల అదుపులో పెద్దిరెడ్డి అనుచరుడు

- మదనపల్లి ఫైల్స్ దహనం కేసు విచారణ వేగవంతం
- 10 రోజుల ముందు నుంచే నిందితుడి ప్రణాళిక
- క్రమం తప్పకుండా సబ్‌కలెక్టర్ కార్యాలయంపై రెక్కీ
- రెవెన్యూ, పోలీసు అధికారుల అలసత్వంపై అనుమానాలు

మదనపల్లె(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దహనం కేసు విచారణను పోలీసులు వేగవంతం చేశారు. కుట్ర కోణంపై ఇప్పటికే నిర్ధారణకు వచ్చిన పోలీసులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి ప్రధాన అనుచరుడు, వైసీపీ నేత మాధవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఘటన జరగడానికి 10 రోజుల ముందు నుంచి క్రమం తప్పకుండా మాధవరెడ్డి సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లినట్టు గుర్తించారు. ఫైల్స్ దహనం కేసులో అతని హస్తం ఉందని నిర్ధారించుకుని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పదిరోజుల పాటు వరుసగా సబ్‌కలెక్టర్ కార్యాలయానికి ఎందుకు వచ్చారు? ఏయే దస్త్రాలకు సంబంధించి ఎవరెవరిని కలిశారనే వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

### అగ్నిప్రమాదానికి కుట్రే కారణం

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం కుట్ర కారణంగా జరిగినట్లు అనిపిస్తోందని డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సోమవారం ఆయన సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. పోలీసు అధికారులతో రెండు గంటల పాటు చర్చించారు. ప్రాథమిక విచారణ నివేదికను పరిశీ లించాక డీజీపీ మీడియాతో మాట్లాడారు. ఆదివారం రాత్రి 11.30 గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. అన్ని కోణాల్లో పరిశీలించాక అది యాక్సిడెంట్ కాదు, ఇన్సిడెంట్‌గా భావిస్తున్నాం. 22ఏ భూముల దస్త్రాలతో పాటు పలు కీలక పత్రాలున్న గదిలోనే అగ్ని ప్రమాదం జరిగింది. ఇది అనుమానాలకు తావిస్తోందని వివరించారు. 'ఘటన సమాచారం ఆర్డీవో హరిప్రసాద్‌కు తెలిసినా కలెక్టర్, ఎస్పీకి సమాచారమివ్వలేదు. ఘటన గురించి తెలుసుకున్న సీఐ కూడా ఎస్పీ, డీఎస్పీలకు సమాచారం ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది. రెవెన్యూ, పోలీసు అధికారుల అలసత్వం కనిపిస్తోంది. కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ జరిగేందుకు అవకాశమే లేదని ఎస్పీడీసీఎల్ అధికారులు నివేదిక ఇచ్చారు. అక్కడ వోల్టేజీ తేడాలకు అవకాశమే లేదని తేలింది. ఫోరెన్సిక్ నిపుణులూ ఇదే విషయం చెబుతున్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం కిటికీ బయట అగ్గిపుల్లలు కనిపించాయి. కార్యా లయం బయట కూడా కొన్ని ఫైళ్లు కాలిపోయాయి. ఇవన్నీ అనుమానాలను తావిస్తున్నా యని డీజీపీ వివరించారు.

## జగన్, ఆయన బ్యాచ్ తప్పించుకోలేరు

- మదనపల్లి ఘటనకు విద్యుత్ కారణం కాదు
- సాక్ష్యాలను చెరిపివేసేందుకే దస్త్రాల దహనం
- మంత్రి పెద్దిరెడ్డే తగులబెట్టించి నాటకాలు
- నిందితులు ఎంతటి వారైనా వదిలేదు లేదు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి(చైతన్యరథం):మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాలు కాలిపోయిన ఘటనకు విద్యుదాఘాతం కారణం కాదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. చేసిన పాపాలు తుడిచిపెట్టేందుకు వైకాపా నేతలు వరుస కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నేరాలు చేసి సాక్ష్యాలు చెరిపి వేయడంలో వైసీపీ ఆరితేరిన పార్టీ అని..అది అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉండగా నెల్లూరు కోర్టులోనే దస్త్రాలు దొంగ తనం చేయించారని ఆరోపించారు. అధికారం పోయాక యనమలకుదురు కరకట్టపై దస్త్రాలు తగుల బెడుతుంటే ప్రజలే వెంబడించి పట్టుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి పాపాలు మాయం చేసేందుకే మదనపల్లిలో దస్త్రాలు తగల పెట్టించారని ఆరోపించారు. సాక్ష్యాల మాయం కేసులకు సంబంధించి జరుగు తున్న వరుస ఘటనలతో వైకాపా కుట్రలు బహిర్గతమవుతున్నాయన్నారు. చేసిన పాపాల నుంచి జగన్, ఆయన బ్యాచ్ తప్పించుకోలేరని హెచ్చరించారు. నేరస్తులు ఎంతటి వారైనా వదిలేది లేదన్నారు. తప్పు చేసిన వారిని చట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి సముచిత స్థానం

### హర్షం వ్యక్తం చేసిన టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారునాయక్



అమరావతి (చైతన్యరథం): ఐదు సంవత్సరాల తర్వాత కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందని, అభివృద్ధి మరియు సామాజిక లక్ష్యాలను సాధించడంలో కేంద్ర బడ్జెట్ కేటాయింపులు సహాయపడతాయని టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం. ధారునాయక్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని అంశాలకు ఎన్డీయే ప్రభుత్వం పూర్తి సహకారం అందించనున్నదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని ఐదుకోట్ల ప్రజల ఆకాంక్ష అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.15000 కోట్ల నిధులు కేటాయించడంతో పాటు అవసరాలన్నీ బట్టి అదనపు నిధులను మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు. విభజన చట్ట ప్రకారం పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు, ఆంధ్రప్రదేశ్ రైతుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయటానికి కేంద్రం సహాయం చేస్తామని ముందుకు రావడం శుభసూచికమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరుస ఢిల్లీ పర్యటనలు ఫలించాయని, రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్ర సహాయంతో ఊతమిచ్చినట్లు అయిందన్నారు. రాష్ట్రంలో వెనకబడిన రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. చంద్రబాబు దూరదృష్టితో ఎన్డీయే ప్రభుత్వం పూర్తి అండదండలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి బాటలు పడనున్నాయని ధారునాయక్ పేర్కొన్నారు.

చైతన్యరథం

## ఏపీ ప్రజలు ఊపిరి పీల్చుకునే బడ్జెట్ ఇది

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

ఐదేళ్ల జగన్ పాలనలో ఏపీ సుమారు 20 ఏళ్లు వెనక్కి వెళ్లింది. అమరావతికి రైతులు భూములిస్తే జగన్ శ్మశానం చేయాలని చూశారు. కూటమి ప్రభుత్వం



ఏర్పాటుతో ప్రజల్లో విశ్వాసం పెరిగింది. మా ప్రభుత్వంలో కేంద్రం నుంచి అమరావతికి నిధుల ప్రకటన రావడం సంతోషదాయకం. భవిష్యత్తులో కూడా అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామనడం చాలా గౌరవం. వెనుకబడిన ప్రాంతాలకు కూడా ప్రత్యేక నిధులు ఇస్తామన్నారు. ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలు ఊపిరి పీల్చుకునే బడ్జెట్ ఇది. ఏపీకి నూతన విశ్వాసాన్ని కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు శుభపరిణామం

**మంత్రి కొలుసు పార్థసారథి**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపుపై సమాచార పౌర సంబంధాలు,



గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. రాష్ట్ర అభి వృద్ధికి 15 వేల కోట్ల సాయం, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అధిక నిధులు కేటా యించడం శు భపరిణామమన్నారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజ్, విశాఖ-చెన్నై, చెన్నై-బెంగుళూర్ పారిశ్రామిక కారిడార్‌లు, కొప్పర్తి, ఓర్వకల్లు పారి శ్రామిక కేంద్రాల అభివృద్ధికి  నిధులు, పూర్వోదయ పథకం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక ప్రాజె క్టు మంజూరుపై హర్షం వ్యక్తం చేశారు.

## తొమ్మిది అంశాల ప్రాధాన్యంగా కేంద్ర బడ్జెట్

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం తొమ్మిది ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి. ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్క రణలు, తయారీ-సేవలు, తర్వాతతరం సంస్కరణలు ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ అంశాలను ప్రకటించారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

## ఎంపీడీవో కుటుంబానికి న్యాయం చేస్తాం

- ఆయన మరణం దురదృష్టకరం
- ఘటనకు కారకులపై కఠినచర్యలు
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

అమరావతి(చైతన్యరథం): నరసాపురం ఎంపీడీవో వెంకటరమణారావు కుటుంబానికి న్యాయం చేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తెలిపారు. ఎంపీడీవో



మృతదేహం లభ్యమైం దనే సమాచారం అందిందని, ఆయన మరణం దురదృష్టకరమన్నారు. బలవన్మరణానికి పాల్పడే పరిస్థితి తీసుకువచ్చిన వారిపై కఠినచర్యలకు ఉపక్రమించాలని ఇప్పటికే పీఆర్ అండ్ ఆర్‌డీ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. వెంకట రమణారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేస్తుందని తెలిపారు.

# వరుసగా ఏడోసారి బడ్జెట్.. నిర్మలమ్మ రికార్డు



న్యూఢిల్లీ: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. 2019 మే 30నుంచి ఆమె ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్నారు. అదే ఏడాది మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక ఆమె తొలిసారి, 2020-21,2021-22, 2022 -23,2023-24 బడ్జెట్లు అందించారు. ఈ ఏడాది ఎన్నికల సంవ త్సరం కావడంతో ఫిబ్రవరి 1న 2024-25కి సంబంధించిన ఓటాన్ అకౌంట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెటు ప్రవేశ పెట్టారు. ఇప్పటివరకు వరుసగా ఆరుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రిగా మొరార్జీ దేశాయ్ పేరు మీదున్న రికార్డును చెరిపేశారు. 1959-1964 మధ్య మొరార్జీ దేశాయ్ ఐదు పూర్తిస్థాయి, ఒక తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

### గంటా 22 నిమిషాల పాటు ప్రసంగం

ఈసారి ఒక గంటా 22 నిమిషాల పాటు నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. 2020 ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెడుతూ రెండు గంటల 40 నిమిషాలు ఆమె ప్రసంగించారు. ఇప్పటివరకు ఇదే సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం. రెండు పేజీలు మిగిలి ఉండగానే ఆమె తన ప్రసంగాన్ని ముగించడం గమనార్హం. 1977లో తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెడుతూ అప్పటి మంత్రి హీరూభాయ్ ముల్జీబాయ్ పటేల్ కేవలం 800 పదాలను మాత్రమే చదివి వినిపిం చారు. ఇప్పటివరకు ఇదే అతిచిన్న బడ్జెట్ ప్రసంగం.

## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి వరాల జల్లు..



**-రాజధాని అమరావతికి భారీ ఆర్థిక సాయం ప్రకటించడం సంతోషకరం**

**- కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర మంత్రి పి.నారాయణ**

అమరావతి (చైతన్యరథం): కేంద్ర బడ్జెట్‌లో... రాజధానికి అమరావతికి భారీ ఆర్థిక సాయం ప్రకటించడం సంతోషకరమని... రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం ఇవ్వడంపై మంత్రి నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి అభివృద్ధికి రూ. 15వేల కోట్లు కేటాయించినట్లు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం అమలుకు చర్యలు తీసుకోవడంపై శు భపరిణామన్నారు. అలాగే ఏపీలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం గొప్ప విషయమన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం ప్రాంతాలకు నిధులు కేటాయించం ద్వారా ఆయా ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. సాధ్యమైనంత త్వరగా పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. విశాఖ- చెన్నై, బెంగళూరు-ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కేంద్రం ప్రోత్సాహం ఇచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరుస ఢిల్లీ పర్యటనలు రాష్ట్రానికి భారీ స్థాయిలో నిధులు రాబట్టేలా చేశాయని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకత్వం ఎలా ఉంటుందో సీఎం చేసి చూపారన్నారు.

## రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కేంద్ర సాయం ఊతం

**- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ హర్షం**

**- ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు**

ఢిల్లీ: ఐదు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష అమరావతి రాజధాని అభివృద్ధి కోసం కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక సాయం కింద 15వేల కోట్ల రూపాయలు సాయం ప్రకటించటం పట్ల విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు ఫలించాయన్నారు. ఏపీపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు



ఎక్స్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచస్థాయి గర్వించేలా అమరావతి రాజధాని నిర్మాణం దిశగా అడుగులు పడడానికి కేంద్ర బడ్జెట్ ఉపకరిస్తుందని చెప్పుకొచ్చారు. అలాగే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కేంద్ర పథకాలు ఊతమిస్తాయని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో కేంద్రం మరోసారి స్పష్టంగా హామీ ఇవ్వడం శుభ పరిణామమన్నారు. అవసరాన్ని బట్టి వివిధ ఏజెన్సీల ద్వారా మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వటం రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగా భావిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద కేంద్రం నిధులు మంజూరు చేయటం ఆ జిల్లాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అలాగే విభజన చట్టం ప్రకారం పారిశ్రామి కాభివృద్ధికి ప్రత్యేక సహకారంతో పారిశ్రామిక రంగం పరుగులు పెడుతుందన్నారు. హైద రాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేం ద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయింపుపై ఎన్డీయే ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిధులు కేటాయించిన కేంద్రానికి కృతజ్ఞతలు: మంత్రి లోకేష్



కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం కల్పించడంపై మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవా దాలు. బడ్జెట్‌లో అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు కేటాయించి ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి కట్టుబడిన ఎన్డీయే ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు. పోల వరం ప్రాజెక్టుకు సంపూర్ణ సహకారంతో పాటు వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాం తాలు..ప్రకాశం జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ హర్షణీయమని పేర్కొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి**



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాయల సీమలో 4, ఉత్తరాంధ్రలో 3 జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా గుర్తించి ఏడాదికి రూ. 50 కోట్లు చొప్పున ఇస్తున్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లాను కూడా కలిపారు. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు సహకరిస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ అభివృద్ధికి రూ.269 కోట్లు కేటాయించారు.

## పోలవరం, అమరావతికి మంచిరోజులు

**వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి(చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయమని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో పోలవరం, అమరావతికి మంచిరోజులు వచ్చాయని, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు శుభ పరిణామమని పేర్కొన్నారు. పోలవరానికి ఆర్థిక తోడ్పాటు, నవ్యాంధ్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు కేటాయించడం, వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరతాయని ఆకాంక్షించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.1.52 లక్షల కోట్లు కేటాయించడం హర్షణీయమ న్నారు.

చైతన్యరథం

# చంద్రబాబు కృషితో ఏపీకి మంచి రోజులు

- కేంద్ర బడ్జెట్ ఇందుకు సంకేతం
- ఏపీకి చాలా రోజుల తర్వాత బడ్జెట్ లో న్యాయం జరిగింది
- అమరావతి, పోలవరం, వెనుకబడిన ప్రాంతాలకు నిధులివ్వడంపై హర్షం
- కేంద్ర బడ్జెట్ పై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన



రాప్తాడు (చైతన్యరథం) : ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని.. ఇందుకు కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులే ఇందుకు నిదర్శనమని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఏపీకి కేంద్రం ప్రత్యేక సాయం ప్రకటించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని.. ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు ఇస్తామని చెప్పడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 200 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో పూర్తి ఖర్చు కేంద్రం భరిస్తుందని చెప్పారని.. ఇది పూర్తైతే రాయలసీమకు కూడా నీటి కష్టాలు తీరే అవకాశం ఉందన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా వేల కోట్ల పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని.. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తాయన్నారు. విభజన చట్టంలో పొందుపర్చినట్లుగా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పడం సంతోషం కల్గించిందన్నారు. రాయలసీమ, ప్రకాశం జిల్లా, ఉత్తరాంధ్రకు నిధులు కేటాయించడం వలన ఈ ప్రాంతాల్లో ఉన్న కష్టాలు కొంతైనా తీరుతాయన్నారు. ప్రస్తుతం అనంతపురం జిల్లాకు ఈ నిధులు ఎంతో అవసరం అని ఆమె అభిప్రాయపడ్డారు. నీరు, విద్యుత్, రైల్వే, రోడ్ల ప్రాజెక్టులకు దశలవారీగా నిధులు కేటాయిస్తే.. ఇక రాష్ట్రం అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కేంద్రం ఈ విధంగా సాయం ప్రకటించడం వెనుక చంద్రబాబు ప్రయత్నం ఉందని.. ఒక మంచి నాయకుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి ఇలా మంచి జరుగుతుందని సునీత అన్నారు.

## కడుపుకు అన్నం తినేవాళ్లు ఎవరూ అన్నా క్యాంటిన్ గురించి మాట్లాడరు : ఎరిక్షన్ బాబు

- నోరు ఉందికదా అని ఎలా పడితే అలా మాట్లాడితే ఊరుకోబోం
- నోరుజారితే చట్టపరమైన చర్యలు తప్పవు



యర్రగొండపాలెం (చైతన్యరథం) : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో య ం ర్ర గొ ం డ పా లె ం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. అన్నా క్యాంటీన్ లో అన్నం తినే పేదలకు బిచ్చగాళ్ళతో పోల్చడం తాటిపర్తి చంద్రశేఖర్ కు సిగ్గుచేటు అనిపించలేదా అని ప్రశ్నించారు. కడుపుకు అన్నం తినే వాళ్లు ఎవరూ అన్నా క్యాంటీన్ గురించి హేళనగా మాట్లాడరని మరి చంద్రశేఖర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని పేద ప్రజలకు క్షమాపణలు కోరాలని హెచ్చరించారు.

గతంలో కూడా నోరు ఉంది కదా అని మీడియా సమావేశాలలో ఎలా పడితే ఆలా మాట్లాడారని, మరోసారి ఇలా మాట్లాడితే ఖచ్చితంగా చట్టపరంగా చంద్రశేఖర్ పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరబ్రహ్మ స్వరూపమైన అన్నం పై మాట్లాడిన ఎవరు బాగుపడిన చరిత్ర లేదని తెలిపారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. లేకపోతే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

## రాష్ట్రానికి అధిక నిధులు సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు : లుక్కా



విజయవాడ (చైతన్యరథం): అమరావతి రాజధానికి 2024-25 బడ్జెట్లో కేంద్రం 15 వేల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధించిన విజయమని అయనకు మా కృతజ్ఞతలంటూ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ అన్నారు. జిల్లాపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్ట పూర్తి చేయుటకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు సుముకత తెలపడం, వైజాగ్ చెన్నై ప్రత్యేక కారిడార్ కు నిధులు మంజూరు చేయడం, రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం,కేంద్రం నుండి నిధులు విడుదల చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం ఆంధ్ర రాష్ట్రానికి శుభపరిణామం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకున్న జనసేన తరఫున పూర్తి మద్దతు ఇస్తామని జనసేన అధ్యక్షులు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం చంద్రబాబు చెప్పినట్టు గానే.. రాష్ట్రానికి నిధులు తెస్తున్నారు

- బడ్జెట్ లో ఏపీకి న్యాయం జరగడం వెనుక చంద్రబాబు కృషి ఉంది
- రాయలసీమలో వ్యవసాయం, పారిశ్రామికంగా అభివృద్ధి చూస్తారు
- కేంద్ర బడ్జెట్ పై ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్పందన



ధర్మవరం (చైతన్యరథం): మేము అధికారంలోకి రాగానే.. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకొచ్చి.. అభివృద్ధి చేస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు అన్నారని.. ఇప్పుడు తొలి బడ్జెట్ లోనే ఏపీకి నిధులు కేటాయించారని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలన సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించిన బడ్జెట్ పై శ్రీరామ్ స్పందిస్తూ... అమరావతిని నాశనం చేయాలని గత వైకాపా పాలకులు చూశారని.. కానీ ఇప్పుడు స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రే అమరావతి గురించి ప్రస్తావిస్తూ 15వేల కోట్లు నిధులు కేటాయించారన్నారు. ఇక ఏపీకి జీవనాడి అయిన పోలవరంను పూర్తి చేస్తామని.. ఇందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామని చెప్పడం కూడా మనకు శుభవార్త లాంటిదన్నారు. కచ్చితంగా ఇక పోలవరం, రాజధాని నిర్మాణ పనులు పరుగులు పెడుతాయన్నారు. పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలు ఇస్తామని చెప్పడం వలన రాష్ట్రంలో ఇక పరిశ్రామికాభివృద్ధి వేగంగా ఉంటుందన్నారు. ఏపీలో నీరు, విద్యుత్, రైల్వే రోడ్ల ప్రాజెక్టులకు దశలవారీగా నిధులు కేటాయించ వలన ఇన్ని రోజులు జరిగిన నష్టాన్ని పూడ్చడంతో పాటు సరికొత్త ఆంధ్రప్రదేశ్ ను చూస్తారన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా రాయలసీమ, ప్రకాశం, కోస్తా ఆంధ్రలలో వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం ప్రకటించడంపై శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమకు ప్రతిసారి అన్యాయం జరుగుతుండేదని.. అన్ని రోజులుగా మంచి శుభవార్త చెప్పినట్లైందన్నారు. మరీ ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఇది ఎంతో అవసరం అన్నారు...

## కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి వరాల జల్లుపై గద్దె రామ్మోహన్ హర్షం

- చంద్రబాబు సమర్థతకు నిదర్శనమే రాష్ట్రానికి అధిక నిధులు



విజయవాడ తూర్పు (చైతన్యరథం): కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి అత్యధి కంగా నిధులు కేటాయింపు చేయ డం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సమర్థతకు నిదర్శ మని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హర్షం వ్యక్తం చేశారు. గత పాతిక సంవత్స రాలుగా రాష్ట్రానికి ఈ విధంగా కేంద్రం నుంచి ఆంధ్రరాష్ట్రానికి నిధులు కేటాయించిన సందర్భాలు లేవని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలు అభివృద్ధికి కేంద్రం నుంచి భారీగా నిధులను రాష్ట్రంలోని బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం రాబట్టగలిగిందని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్ల ఆర్థిక సహాయం, అవసరాన్ని బట్టి అదనపు నిధులకు హామీ, పోలవరం ప్రాజెక్టుకు అధికంగా నిధులు, నీరు, విద్యుత్, రైల్వే, రోడ్ల ప్రాజెక్టులకు ప్రత్యేకంగా నిధులు, విభజన చట్టంలో ఉన్న హామీల అమలుకు హామీ, ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక ప్రాజెక్టును రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాబట్టగలిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేటాయించిన నిధులతో ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన నిధులు రావటంతో చంద్రబాబు అనుభవం, సమర్థతతో ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధి, సంక్షేమంలో కూడా నెంబర్ వన్గా మారుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఐదేళ్ల సమస్యలకు జవాబిచ్చేలా కేంద్రం విశ్వాసం కల్పించిందని, 5 కోట్ల మంది ప్రజలు ఊపిరి పీల్చుకునే విధంగా కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఏపికి న్యాయం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారని, దానిలో భాగంగా ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో వెనుకబడి ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు నిధులు ఇవ్వడం ద్వారా ఏ.పికి కేంద్రం సరైన గుర్తింపు గౌరవం దక్కేలా చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- ప్రివిలేజ్ కమిటీలో విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు



విజయవాడ (చైతన్యరథం): దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.శాంతిపై వచ్చిన ఆరోపణలపై విజయసాయిరెడ్డి డిఎన్ఏ టెస్టుకి సిద్ధం కావాలని సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునాథం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాదిగని గురునాథం మాట్లాడుతూ... విజయసాయిరెడ్డి స్వలాభం కోసం గిరిజన కుటుంబంతో ఆటలాడుకొని భార్యాభర్తలను రోడ్డున పడేసాడని అన్నారు. శాంతి అనే అధికారిని అడ్డంపెట్టుకొని దేవాదాయ భూములు, వివాదాస్పద భూములు కొల్లగొట్టారని ఆరోపించారు. గిరిజన బిడ్డలైన శాంతి, మదన్మోహన్ లను విజయసాయిరెడ్డి విడగొట్టి వారి జీవితాలతో చెలగాటం ఆడుకున్నారని ధ్వజమెత్తారు. ఎంపీ స్థాయిలో ఉండి కుటుంబాన్ని రక్షించే స్థాయిలో ఉన్న వారిని భక్షించారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ డెమొక్రటిక్ సంస్థ తరఫున వారి కుటుంబాన్ని కలిపేందుకు పోరాటం చేస్తామని, అంబేద్కర్ పోరాట స్ఫూర్తితోనే వారి కుటుంబాన్ని కలపడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. శాంతి, మదన్మోహన్లకు ఇద్దరు ఆడబిడ్డలు ఉన్నారన్న సంగతి విజయ్ సాయిరెడ్డి మరిచి పోయి ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయ సాయిరెడ్డి మీడియా సమావేశంలో తనపై వచ్చిన ఆరోపణలపై సమాధానం చెప్పుకోలేక విలేకరులపై ఎదురుదాడి చేశారని, అసభ్య పదజాలంతో విలేకరులను దూషించాడని, సాయి రెడ్డి ప్రవర్తన చూసి సభ్య సమాజం చీదరించుకుంటుందన్నారు.

చైతన్యరథం

# చంద్రబాబు కృషి ఫలితంగానే రాష్ట్రానికి ప్రత్యేక నిధులు : ప్రత్తిపాటి పుల్లారావు

**- కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి నిధుల కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు**



చిలకలూరిపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, సంప్రదింపుల ఫలితంగానే ఎన్నో ఏళ్ల తర్వాత రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లోనే ప్రత్యేక నిధుల కేటాయింపులు జరిగాయని మాజీమంత్రి, తెలు గుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హర్షం వ్యక్తం వేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించినందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చూపిన అసమర్థతకు, చంద్రబాబు అనుభవం, ముందు చూపునకు ఇదే నిదర్శనమన్నారాయన. కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని, కేంద్రంలో పదవుల కన్నా రాష్ట్రాభివృద్ధి మాత్రమే ముఖ్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటలకు అర్థం కూడా ఇప్పుడు అందరికీ అర్థం అవుతోందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వారాల వ్యవధిలోనే వచ్చిన కేంద్ర బడ్జెట్ నుంచి అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు నిధులతో వెనకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ, పారిశ్రామిక నడవా అభివృద్ధికి తోడ్పాటు సాధించడం అభివృద్ధిపై తమకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు ప్రత్తిపాటి. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారాయన. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబు ప్రయత్నాలకు ఇది ట్రైలర్ మాత్రమే అని, రానున్న అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను అన్నింటా అగ్రస్థానంలో నిలపడమే ఆయన లక్ష్యమన్నారు ప్రత్తిపాటి. ముఖ్యమంత్రిగా ఢిల్లీ వెళ్లేటప్పుడు రాష్ట్రానికి ఏం తేవాలి? అందుకోసం ఎలా ప్రయత్నించాలి? నిధులు పథకాలు ఎంలా సాధించుకోవాలి? అనే అంశాలపై జగన్ ఇకనైనా చంద్రబాబును చూసి నేర్చుకోవాలని హితవు పలికారు ప్రత్తిపాటి. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరడం, తర్వాత ప్రజలు అందించిన అద్భుతమైన ఆధిక్యాలతో ఇదంతా సాధ్యమైందన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. ఐదేళ్ల తర్వాత కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి ప్రత్యేకమైన గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతిఒక్కరూ కలిసి రావాలని, అందరం కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్దామని సూచించారు.

# ఎంపీడీవో వెంకట రమణారావు అదృశ్యం విషాదాంతం

**- ఏలూరు కాలువలో మృతదేహం లభ్యం**

**- వెంకటరమణ మృతదేహాన్ని గుర్తించిన ఎన్డీఆర్ఎఫ్ బలగాలు**



విజయవాడ (చైతన్యరథం): నరసాపురం ఎంపీడీవో వెంకట రమణారావు అదృశ్యం ఘటన విషాదాంతమైంది. ఆయన మృతదేహం విజయవాడలోని ఏలూరు కాలువలో లభ్యమైంది. మధురానగర్ రైలు పైవంతెన వద్ద ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది బయటకు తీశారు. ఎంపీడీవో అదృశ్యమై 8 రోజులు దాటినా ఆచూకీ తెలియలేదు. ఈ నెల 15న ఆయన మధురానగర్ రైలు వంతెన పైనుంచి ఏలూరు కాలువలో దూకారు. దీనిపై గత వారం రోజులుగా ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, పెనమలూరు పోలీసులు గాలింపు చేపట్టారు. ఏలూరు కాలువను పోలీసులు జల్లెడ పట్టారు. మధురానగర్ పైవంతెన పిల్లర్కు చిక్కుకున్న మృతదేహాన్ని గుర్తించారు. దూకిన ప్రదేశానికి కిలోమీటర్ దూరంలోనే లభ్యమైంది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని చూసి ఎంపీడీవో కుమారులు, ఇతర కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ నెల 15న అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు భార్య ఫోన్‌కు వెంకటరమణ సందేశం పంపారు. భయాందోళనకు గురైన కుటుంబసభ్యులు 16వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా విచారణ జరిపిన పోలీసులు... ఏలూరు కాలువ వద్ద సిగ్నల్ కట్ అయినట్లు గుర్తించారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కాలువలో గాలించారు. ఫోన్ సిగ్నల్ కట్ అయిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో ఎంపీడీఓ వెంకటరమణారావు మృతదేహం లభ్యమైంది. ఒత్తిడితోనే వెంకట రమణ ఆత్మహత్య చేసుకున్నారని ఆయన కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో వెంకటరమణ ఈనెల 15న ఇంటి నుంచి బయటకు వెళ్లారు. తాను సూసైడ్ చేసుకుంటున్నట్టుగా కుటుంబ సభ్యులకు వాట్సప్ ద్వారా మెసెజ్ పంపారు. అందులో 'ఈ రోజు నా పుట్టిన రోజు. నేను చనిపోయే రోజు కూడా' అంటూ రాయడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఆచూకీ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపులు చేపట్టారు. వెంకటరమణారావు విజయవాడ సమీప కానూరు మహదేవపురం కాలనీలో నివాసముంటున్నారు. నరసాపురంలో ఎంపీడీవోగా పని చేస్తున్న ఆయన సెలవు రోజుల్లో ఇంటికి వస్తుంటారు.

ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు సెలవు పెట్టి కానూరు వచ్చారు. 15న మచిలీపట్నంలో పని ఉందంటూ ఇంట్లో చెప్పి వెళ్లారు. ఆరోజు రాత్రి 10 గంటలకు ఫోన్ చేసి, తాను బందరులో ఉన్నానని, ఇంటికి రావడానికి ఆలస్యమవుతుందని తెలిపారు. తర్వాత అతని ఆచూకీ తెలియకపోగా, ఫోన్ కూడా పని చేయలేదు.

**ఎంపీడీవో మరణానికి కారుకులైన వారిపై చర్యలు తీసుకుంటాం : ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

నరసాపురం ఎంపీడీవో మరణం దురదృష్టకరమని, ఆయన కుటుంబానికి న్యాయం చేస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఎంపీడీవో బలవన్మరణానికి పాల్పడే పరిస్థితి తెచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీడీవో వెంకటరమణారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# 2024-25 బడ్జెట్ జనరంజికంగా ఉందన్న కొనకళ్ళ



మచిలీపట్నం (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన 2024-2025 వార్షిక బడ్జెట్ జనరంజికంగా ఉందని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ఓ ప్రకటనలో తెలియచేసారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి అగ్ర పీట వేసి అమరావతికి రూ.15,000 కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలందరూ కూడా హర్ష వ్యక్తం చేస్తారని అన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తెలుగు ప్రజల గుండెచప్పుడు పోలవరం ప్రాజెక్టు కూడా నిధులు మంజూరు చేస్తామని చెప్పటం స్వాగతించదగిన విషయమని తెలియచేసారు. అదేవిధంగా బంగారం వెండి పై 6 శాతం కస్టమ్స్ పన్ను తగ్గించడం మధ్యతరగతి కుటుంబా లకు వూరట అని..క్యాన్సరు రోగులు ఉపయోగించే మందులు ధరలు తగ్గించటం మంచి నిర్ణయం అని నారాయణరావు హర్షం వ్యక్తం తెలియచేసారు. అదేవిదంగా విభజన చట్టం ప్రకారం హామీని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. మొబైల్ ఫోన్లు అనుబంధ పరికరాలపై 15% కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి వూరట అని అన్నారు. చాలా కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం కూటమి విజయమని అన్నారు. 3 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు స్టాండర్డ్ ఎలక్షన్లు 50 వేల నుండి 75 వేల రూపాయలు పెంచడం ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు లాభదాయకమని అన్నారు.

# చంద్రబాబుకు జగన్‌కు తేడాను చాటి చెప్పిన కేంద్ర బడ్జెట్

**- కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యంపై ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హర్షం**



వినుకొండ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి మధ్య తేడా ఏంటో కేంద్ర బడ్జెట్ కేటాయింపులు స్పష్టంగా చాటి చెప్పాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. సమర్థుడి చేతుల్లో రాష్ట్రం ఉంటే ఎలా ఉంటుంది? జగన్ లాంటి అసమర్థుల వల్ల ఎంత నష్టం, కష్టమో కూడా బడ్జెట్ చెప్పిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరడంపై అవాకులు, చవాకులు పేలిన వారికి ఈ కేటాయింపులు చెంపపెట్టులాంటి సమాధానం కూడా ఇచ్చాయన్నారు. కేంద్రబడ్జెట్‌లో రాష్ట్ర రాజధాని అమరావతికి రూ.15వేల కోట్ల ఆర్థికసాయం ప్రకటన, భవిష్యత్‌లోనూ అవసరం మేర అదనపు నిధులు ఇస్తామన్న హామీపై మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కేంద్రానికి జీవీ అంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. మోదీ ప్రభుత్వం 3.0 ప్రవేశ పెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌లోనే ఏపీని ప్రత్యేక చూడడం కేంద్రంలో రాష్ట్రానికి పెరిగిన ప్రాధాన్యం, చంద్రబాబు నాయత్వానికి తార్కాణంగా పేర్కొన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అన్నివిధాల సహకరిస్తామనడం ఎంతో విశ్వాసం ఇచ్చిందని, తిరిగి రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయన్న నమ్మకం కలుగుతోందన్నా రు జీవీ అంజనేయులు. కేంద్ర బడ్జెట్‌కు ముందు రెండుసార్లు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలు చేయడం, తెలుగుదేశం పార్టీ ఎంపీలకు శాఖల వారీగా ఢిల్లీలో పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించ దం కూడా కలిసి వచ్చిందన్నారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ కింద నిధులు కేటాయించడం, ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కేంద్రాలకు ఆర్థికసాయం ఎంతో ఉపయోగడనున్నాయని తెలిపారు.

అయిదేళ్లు అధికారంలో వెలగబెట్టిన వైకాపా హయాంలో ఇందుకు పూర్తి విరుద్ధమైన పరిస్థితులు చూశామని, మనకు న్యాయంగా రావాల్సిన వాటిని కూడా సాధించుకోలేని అసమర్థ ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోయారని ఎద్దేవా చేశారు. 20సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లి కేసుల గురించి వాళ్ల కాళ్లు, వీళ్ల కాళ్లు పట్టుకోవడం తప్పితే ఏనాడు రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించని జగన్‌కు, అతడి పార్టీకి ప్రస్తుతం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం సాధిస్తున్న ప్రయోజనాల గురించి అర్థమయ్యే అవకాశం కూడా లేదని చురకలు వేశారు జీవీ ఆంజనేయులు. ఊసరవెల్లులు సైతం సిగ్గుపడే స్థాయిలో రోజుకో రంగు మార్చుతూ, పూటకోవేషం వేస్తోన్న జగన్ రెడ్డి నిజస్వరూపాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని జీవీ ఆంజనేయులు తెలిపారు. 2019 ఎన్నికలకు ముందు ఇలానే వీధివీధిలో వీరాంగాలు వేసి, ఆనక ఢిల్లీలో జగన్ పెట్టిన పొర్లు దండాలను ఇంకా ఎవరు మర్చిపోలేదని ఎద్దేవా చేశారాయన. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన సమయంలో ఏరోజైనా కేసులు, కాంట్రాక్టులు తప్ప రాష్ట్రం, రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించారా అంటూ వైకాపాకు, ఆ పార్టీ అధినేత జగన్ సూటి ప్రశ్నలు సంధించారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందనడానికి జగన్ మాటలు అతికినట్లు సరి పోతాయని జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు.

# పోలవరానికి కేంద్రం వరం

**- హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు కొండా నరహరి వరప్రసాద్**



అమరావతి (చైతన్యరథం): కేంద్ర బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి ప్రత్యేక నిధులు, అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.15 కోట్లు నిధులు కేటా యింపు సాధనలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు విజయం సాధించారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ కొనియాడారు. పోలవ రానికి కేంద్రం వరం ప్రకటించింద న్నారు. అమరావతికి కేంద్రం రూ.15 వేల కోట్లు నిధులు బడ్జెట్‌లో ప్రకటించడం పోలవరానికి, నదుల అనుసంధానికి సైతం ఉపయుక్తంగా ఉటుందన్నారు. ప్రజారాజధాని అమరావతికి కేంద్రం సహకారంతో రాష్ట్రంలోని ఇతర ప్రాధాన్య అంశాలకు రాష్ట్ర నిధులు కేటాయించుకునే వెసులుబాటు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నదులు అనుసంధానం చేసి కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే అపరభగీరథుడు చంద్రబాబు సంకల్పమని తెలిపారు. నదులు అనుసంధానం పూర్తయితే వర్షాభావ పరిస్థితుల్లోను రాష్ట్రంలో తాగు, సాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి తమ భూములు, నివాస స్థలాలు అప్పగించి గిరిజనులు ఎన్నో త్యాగాలు చేశారని... ఆ త్యాగాల ఫలితాలు రాష్ట్రానికి త్వరలోనే అందబోతున్నాయని అన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ విషయంలో వైసీపీ ప్రభుత్వం గిరిజనలకు తీవ్ర అన్యాయం చేసిందని, నాడు వైసీపీ కేవలం రూ.2.70 లక్షలు ఇస్తే.. చంద్రబాబు నాయుడు రూ.10.25 లక్షలు ఇచ్చారని గుర్తు చేశారు. పోలవరం ముంపు ప్రాంతంలో 4 లక్షలు కుటుంబాలు నివసిస్తుండగా.. ఇందులో కొంత మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చి వారిని సురక్షిత ప్రాంతాలకు చంద్రబాబు నాయుడి తరలిస్తే..ఐదేళ్లలో జగన్ రెడ్డి ఒక్క కుటుంబానికి కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదన్నారు. టీడీపీ హయాంలో పోలవరం నిర్మాణం శరవేగంగా జరిగి 72 శాతం పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని, వైసీపీ పాలనలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కాఫర్ డ్యాం కొట్టుకుపోయిందని, డయాఫ్రంవాల్, గైడ్ బండ్ దెబ్బతినేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం నిర్వాసిత ప్రాంతం విడిచిపోతే.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నష్టపరిహారం అందదని నిర్వాసితులు వానొచ్చినా, వరదలొచ్చినా అక్కడే ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నారని అన్నారు. అరకొర జీవితాలతో ఎదుగుదల లేకుండా భవిష్యత్తు కోసం ఎదురు చేస్తున్న గిరిజన నిర్వాసితులకు చంద్రబాబు నాయుడు తప్పక న్యాయం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వడంపై ఎంపీ వేమిరెడ్డి హర్షం

- సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలు ఫలించాయని వ్యాఖ్య
- మరిన్ని నిధులు రాబట్టేందుకే సీఎం కృషి చేస్తున్నారు
- రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు



**నెల్లూరు (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, అన్ని రంగాల అభివృద్ధికి సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం ఇవ్వడంపై ఎంపీ వేమిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టిన కూటమి ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు రాష్ట్రానికి భారీ స్థాయిలో నిధులు రాబట్టేలా చేశాయని వ్యాఖ్యానించారు. సమర్థవంతమైన నాయకత్వం ఎలా ఉంటుందో సీఎం చంద్రబాబు చేసి చూపారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనల ఫలితంగా రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం దక్కిందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు అన్నారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించడం గొప్ప విషయమని, అలాగే భవిష్యత్తులోనూ రాజధాని నిర్మాణానికి సహాయం అందుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించడంపై ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అధిక నిధులు కేటాయింపుపై ఎంపీగారు సంతోషం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో వెనుకబడిన రాయలసీమ ప్రాంతం, ప్రకాశం జిల్లా, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడం ద్వారా ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

అలాగే పారిశ్రామికంగా రాష్ట్రాన్ని బలోపేతం చేసేలా హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం ప్రకటించడం శుభపరిణామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి ద్వారా కంపెనీలు ఏర్పడి వేలాదిమంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయని అన్నారు. పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక ప్రాజెక్ట్, ఏపీ విభజన చట్టం అమలుకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నామని బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడంపై ఎంపీ వేమిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆంధ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్

- ఏపీని నడిపించే సత్తా చంద్రబాబునాయుడుకే సాధ్యం
- టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రుడికి 2014లో అండగా నిలబడిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చారని, దురదృష్టవ శాత్తు 2019లో అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ రాష్ట్ర అభివృద్ధికి పాతరవేసిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు వెన్నుదన్నుగా నిలిచే విధంగా అధిక కేటాయింపులు సాధించడం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషి అనన్యసామాన్యం అని అన్నారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఏపీ రాజధాని అమరావతికి కేంద్రబడ్జెట్‌లో రూ.15 వేలు కోట్లు కేటాయించిందని, అలాగే వెనుక బడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్నట్లు కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ప్రత్యేక కార్యక్రమాల్లోనూ ఏపీకి ప్రాధాన్యమిస్తామన్న ఆర్థిక మంత్రికి ఈ సందర్భంగా మాధవి ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వంపై ఏపీ ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి బడ్జెట్‌లో రూపకల్పన చేశారని, ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్షల కోసం చంద్రబాబు నాయుడు చేసిన కృషి వల్లే ఈ రోజు బడ్జెట్ లో ఏపీకి న్యాయం జరిగిందని, దీనికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు గళ్ళా మాధవి తెలిపారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఏపీ రాష్ట్రం అభివృద్ధిలో 25 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయన్నారు. ఏ ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని, ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టి అభివృద్ధి చేయలేదని గళ్ళా మాధవి మండిపడ్డారు.

## ఆంధ్రప్రదేశ్‌లోని అంబేద్కర్ గురుకులాల్లో సీట్లను పెంచండి

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు వినతి



**అమరావతి (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అంబేద్కర్ గురుకులాల్లో సీట్ల సంఖ్యను పెంచాలని కోరుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్ర డోలా బాలవీరాంజనేయులకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు వినతి పత్రం అందజేశారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. గురుకలాల్లో పేద, బడుగు బలహీన దళిత విద్యార్థిని, విద్యార్థులు చదువుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని. ఈ నేపథ్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరం సీట్ల భర్తీ పూర్తి అయిన నేపథ్యలో సీట్ల పెంపుపై ప్రభుత్వం ఆలోచన చేయాలని దాసరి శ్యామ్ చంద్రశేషు కోరారు. రాష్ట్రంలో అనేక మంది నేడు పేద పిల్లలు విద్యకు దూరమౌతున్నారని, వారందరికి విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. విజయ్ నాయక్, మండల ఎస్సీసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు, కలపాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దర్శి ప్రజలకు తాగునీరు అందించడమే నా లక్ష్యం!

- జిల్లా కలెక్టర్ తో కలిసి నెదర్లాండ్ వాటర్ రిజర్వాయర్ ట్యాంకులను పరిశీలించిన గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి (చైతన్యరథం):** దర్శి ప్రజలకు తాగునీరు అందించడమే నా లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటికి మంచినీరు, ప్రతి ఇంటికి కొళాయి ఇవ్వాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఆర్డీవో జాన్ ఏరివిన్, ఆర్ డబ్ల్యూఎస్‌సీ షేక్ మర్దన్ అలీ, ఈఈ ఏఎస్ఏ రామస్వామి, ఏఈ చైతన్య, దొనకొండ, ముండ్లమూరు జేఈలు అధికారులతో కలిసి దర్శి పట్టణ ప్రజలకు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు మీరు అందించే నెదర్లాండ్ వాటర్ రిజర్వాయర్ ను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పరిశీలించారు. ఫిల్టర్ బెడ్స్, పైప్ లైన్ లో లీకేజీలపై దృష్టి సారించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కోరారు. వర్షాకాలంలో మంచినీరు అందించే లక్ష్యంతో మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దర్శి ఎన్నికల ప్రచారానికి వచ్చిన సమయంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని, త్వరలో అందుకు సంబంధించిన బడ్జెట్ విడుదలపై ముఖ్యమంత్రిని కలిసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని లక్ష్మీ హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఇప్పటికే తెలిపారని, మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయులు, గొట్టిపాటి రవికుమార్ లతో ఇతర మంత్రుల సహకారంతో దర్శిలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం శ్రమిస్తానని వివరించారు. సమ్మర్ స్టోరేజ్ ద్వారా దర్శి ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు.

వర్షాలు ముమ్మరంగా కురుస్తున్న నేపథ్యంలో డ్యాములు కూడా నిండుతున్నాయని సాగర్ డ్యాం ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపాలని కోరారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నింపే లోపు మరమ్మత్తు పనులు పూర్తిచేసి సక్రమంగా కుళాయిలలో మంచినీరు అందెందుకు కృషి చేయాలని సంబంధిత వాటర్ వర్క్స్ ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డయేరియా వంటి వ్యాధులు రాకుండా అధికారులు మంచినీరందేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలు కూడా ఈ సీజన్లో తాగునీటిని వేడి చేసి చల్లార్చుకుని తాగాలని ప్రజలను కోరారు.

ప్రతి ఇంటికి కొళాయి ఇచ్చి ప్రతి గ్రామానికి మంచినీరు అందించాలన్న మన కూటమి లక్ష్యాలు నెరవేర్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తుందని వివరించారు. ఇప్పటికే సంబంధిత మంత్రితో ఆదేవిధంగా సంబంధిత శాఖల ఉన్నత అధికారులతో చర్చించినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కనీసం తాగునీరు కూడా సక్రమంగా అందించకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు పైపులైన్లను మరమ్మత్తులు లేకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సూచిక ఈ కేంద్ర బడ్జెట్

- టీడీపీ ఎమ్మెల్యే నసీర్ హర్షం

**గుంటూరు (చైతన్యరథం) :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సూచిక ఈ కేంద్ర బడ్జెట్ అని టీడీపీ ఎమ్మెల్యే నసీర్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి 15వేల కోట్ల రూపాయలు మంజూరు చేయటం హర్షణీయమని, ఐదు కోట్ల ఆంధ్రుల రాజధాని కల నెరవేరబోతుందని ఇది కూటమి ప్రభుత్వ విజయమని ఎమ్మెల్యే నసీర్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విజనరీ నాయకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజనీతిజ్ఞత కేంద్రంతో సత్సంబంధాల వలననే సాధ్యమవుతుందని నసీర్ పేర్కొన్నారు.



పార్లమెంట్‌లో ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సూచిక లాంటిదన్నారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్రలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కేంద్ర బడ్జెట్లో కేటాయించడం పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తయ్యేలా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్ నోడ్‌లకు ప్రత్యేక సహాయంతో తూర్పు రాష్ట్రమైన ఏపీకి పూర్వోదయ పథకం కేంద్రం ప్రత్యేక ప్రాజెక్టు అందించడం జరిగిందన్నారు. కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ పై ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. వెనకబడి ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయాలన్నదే ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యమని ఇందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

గజపతినగరం ఎమ్మెల్యే పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె అతిథిగజపతి మంగళ వారం విజయవాడ లో ఉత్తరాంధ్ర టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న నివాసంలో వెంకన్న మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెను బుద్ధా వెంకన్న శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు.



# మోదం - ఖేదం

## బడ్జెట్‌పై అధికారపక్షం హర్షం.. ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ : పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. వరుసగా ఏడవ సారి బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించి రికార్డు నెలకొల్పారు. ఇప్పటి వరకూ మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఆరు వార్షిక బడ్జెట్‌లు ప్రవేశ పెట్టిన రికార్డు నమోదైంది. 1959-64 మధ్య ఐదు పూర్తిస్థాయి బడ్జెట్లు, ఒక తాత్కాలిక బడ్జెట్‌ను మొరార్జీ దేశాయ్ ప్రవేశ పెట్టారు.

అయితే 2024-25వ ఆర్థిక సంవత్సరంలో భాగంలో 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా ఈ బడ్జెట్‌ను కేంద్రం రూపొందించింది. వికసిత్ భారత్, ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా... రూపొందించిన ఈ బడ్జెట్‌పై అధికారపక్ష నేతలు హర్షం వ్యక్తం చేస్తుండగా... ప్రతిపక్షాలు మాత్రం విమర్శలు గుప్పిస్తున్నాయి.

"భారత్ వ్యవస్థాపక శక్తి, వ్యాపారాన్ని సులభతరం చేసి దేశాన్ని ఆర్థిక వృద్ధి వైపు నడిపించే మోదీ సర్కార్ నిబద్ధతను ఈ బడ్జెట్ తెలియజేస్తోంది. పన్ను విధానం శ్లాబుల్లో మార్పులు, నియమాలను సరళీకృతం చేసింది. దీనిద్వారా పన్ను చెల్లింపుదారులకు కేంద్రం ఉపశమనం అందజేస్తోంది" **- కేంద్ర హోం మంత్రి అమిత్ షా**

140 కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని, అభివృద్ధే లక్ష్యంగా పద్దు రూపొందించారని నిర్మలమ్మ బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. **- యూపీ సీఎం యోగీ అదిత్యనాథ్**




"మోదీ సర్కార్ పెట్టుబడిదారుల ప్రభుత్వం. సామాన్యులను మాత్రమే దోపిడీ చేస్తుందని తాజా బడ్జెట్ మరోసారి నిరూపించింది. గత పదేళ్లుగా దేశంలోని మధ్యతరగతి, పేదలకు జరుగుతున్న అన్యాయం పునరావృతమైంది. కేంద్రంలోని భాజపా చూపుతున్న ద్వేషాన్ని అరికట్టేందుకు సహకరించాలని విపక్ష 'ఇండియా' కూటమి, కాంగ్రెస్ కార్యకర్తలంతా అభ్యర్థించారు. దేశమంతా ఒక్కటవుతోంది. ఇండియా గెలుస్తుంది. నియంతృత్వం ఓడిపోతుంది" **- సోనియా గాంధీ**

"ఇది కుర్చీ బచావో బడ్జెట్ మిత్ర పక్షాలను బుజ్జగించేందుకు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పక్కనబెట్టి వారికి మాత్రమే వరాలు కురిపించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపశమనం కల్పించకుండా... ఆశ్రిత పెట్టుబడుదారులకు హామీలు ఇచ్చారు. ఇది గత బడ్జెట్‌ల కాపీ పేస్ట్ మాత్రమే" **- కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ**

"దేశంలో నెలకొన్న ప్రధాన సమస్యలను తాజాగా ప్రవేపెట్టిన బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం గురించి ఆర్థిక మంత్రి మాట్లాడలేదు. ఈ బడ్జెట్‌పై దేశ ప్రజలు ఆనందం వ్యక్తం చేయడం లేదనడంలో ఎలాంటి సందేహం లేదు" **- శశిథరూర్**

"ఇది ప్రజలకు నిరాశతో కూడిన బడ్జెట్. అదృష్టవశాత్తూ... ఆర్థిక మంత్రి ప్రకటనల తర్వాత కూడాఅంతా బతికే ఉన్నారు" **- అఖిలేశ్ యాదవ్**

"దేశానికి ఢిల్లీ గ్రోత్ ఇంజిన్‌లా పని చేస్తోంది. కేంద్రానికి రూ.2.32 లక్షల కోట్లకు పైగా పన్నులు చెల్లిస్తోంది. అయినప్పటికీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన బడ్జెట్‌లో దేశ రాజధానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. పదేళ్ల పాలనలో మోదీ సర్కార్ ఢిల్లీకి ఒక్క మంచి పని చేయలేదు. ఈ విషయం తాజా బడ్జెట్ ద్వారా స్పష్టం అవుతోంది. తమ ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు చేస్తున్న ప్రయత్నమే తప్ప.. ప్రజల కోసం కాదు".

**- ఢిల్లీ మంత్రి అతిశీ**

## నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదు : సుప్రీంకోర్టు




**ఢిల్లీ :** నీట్-యూజీ పరీక్ష ను మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహణలో వ్యవస్థాపరమైన లోపాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే ఈ లోపం వల్ల కేవలం 155 మంది అభ్యర్థులు లబ్ధి పొందారని, దాని కారణంగా మిగతా అభ్యర్థులందరికీ తిరిగి పరీక్ష నిర్వహించాల్సిన అవసవరం లేదని దేశ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్నది. నీట్ పేపర్ లీకేజీ ద్వారా పరిమిత సంఖ్యలో మాత్రమే అభ్యర్థులు లబ్ధి పొందారని, ఆ లబ్ధిపొందిన అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని కోర్టు సూచించింది. పరీక్ష తిరిగి నిర్వహిస్తే మొత్తం 24 లక్షల మంది అభ్యర్థులు ఇబ్బందుల పాలవుతారని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ వ్యాఖ్యానించారు.

## దీదీ వ్యాఖ్యలపై నివేదిక ఇవ్వాలన్న బెంగాల్ గవర్నర్

**కోల్‌కతా:** బంగ్లాదేశ్ ప్రజలను ఉద్దేశించి మమత చేసిన వ్యాఖ్యలపై నివేదిక సమర్పించాలని రాజ్ భవన్ కోరింది. అనిశ్చితి నెలకొన్న పొరుగుదేశం బంగ్లాదేశ్ నుంచి వచ్చే ప్రజలకు ఆశ్రయం కల్పించేందుకు రాష్ట్రం ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఆదివారం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు.



దీదీ చేసిన ఈ వ్యాఖ్యలపై నివేదిక సమర్పించాలని గవర్నర్ సి.వి.ఆనంద బోస్ కోరినట్లు రాజ్‌భవన్ వెల్లడించింది. మమత వ్యాఖ్యలపై రాజ్‌భవన్ స్పందిస్తూ... విదేశీ వ్యవహారాల్లో భాగమైన ఏ విషయంలో అయినా నిర్ణయం తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉంటుందని పేర్కొంది. ఇటువంటి విషయాలపై రాష్ట్ర ప్రభుత్వాలకు సొంతంగా నిర్ణయం తీసుకొనే అధికారం లేదని తెలియజేసింది.

విదేశీయులకు వసతి కల్పించే అంశం కేంద్ర ప్రభుత్వం పరిధిలోనే ఉంటుందని పేర్కొంది. విదేశీయులకు ఆశ్రయం కల్పిస్తామంటూ ముఖ్యమంత్రి చేసిన బహిరంగ ప్రకటన రాజ్యాంగ ఉల్లంఘన కిందకు వస్తుందని రాజ్ భవన్ వెల్లడించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 167 ప్రకారం దీదీ తాను చేసిన వ్యాఖ్యలపై సమగ్ర నివేదికను అందజేయాల్సిందిగా గవర్నర్ కోరినట్లు రాజ్ భవన్ అధికారులు వెల్లడించారు.

## ఢిల్లీ హైకోర్టులో పరువు నష్టం దావా వేసిన ఓం బిర్లా కుమార్తె



**న్యూ ఢిల్లీ :** ఐఆర్‌పీఎస్ అధికారిణి, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె అంజలి బిర్లా ఢిల్లీ హైకోర్టులో పరువు నష్టం దావా వేశారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ చేసిన సోషల్ మీడియా పోస్టులను తొలగించాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. కాగా, వృత్తిరీత్యా మోడల్ అయిన అంజలి బిర్లా 2019లో యూపీఎస్సీ పరీక్షలు రాశారు. తొలి ప్రయత్నంలోనే ఉత్తీర్ణత సాధించారు. ఆ తర్వాత 2021లో కమిషన్‌లో చేరారు. అయితే, ఇటీవలే నీట్ - యూజీ పేపర్ లీక్ అంశం తీవ్ర వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. దీంతో అంజలి వివాదం తెరపైకి వచ్చింది. తన తండ్రి ప్రభావంతోనే అంజలి తొలి ప్రయత్నంలో యూపీఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ందంటూ సోషల్ మీడియాలో ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే, ఈ వాదనలను అంజలి కొట్టిపారేశారు. కొందరు సోషల్ మీడి యా వేదికగా తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారంటూ మండిప’డ్డారు. తనకు, తన తండ్రి పరువుకు నష్టం కలిగించే విధంగా పోస్టులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు 16 ఎక్స్ ఖాతాల వివరాలను తన పిటిషన్‌లో పొందుపరిచి కోర్టుకు అందజేశారు. ఆ ఖాతాల్లో తనపై వచ్చిన పోస్టులను తొలగించాలని కోరారు. ఈ మేరకు పరువు నష్టం దావా వేశారు. అంజలి పిటిషన్‌ను విచారణకు హైకోర్టు స్వీకరించింది.

## ఈ సారి జాతీయ జనాభా ప్రక్రియకు పరిమితి కేటాయింపులే!

**ఢిల్లీ:** దేశంలో జనాభా లెక్కల కార్యక్రమం మరింత ఆలస్యమయ్యేలాగే కన్పిస్తోంది. బడ్జెట్‌లో జనగణన కోసం పరిమిత కేటాయింపులు చేయడమే ఇందుకు కారణం. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇందులో జనగణన, జాతీయ జనాభా నమోదు ప్రక్రియ కోసం రూ.1,309.46 కోట్లను కేటాయించారు. మూడేళ్ల క్రితం నాటి కేటాయింపులతో పోలిస్తే ఈ మొత్తం తక్కువ. 2021-22లో జన గణనకు రూ.3768 కోట్లను ప్రతిపాదించినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. 2023-24 బడ్జెట్‌లో కోసం కేవలం రూ.578.29కట్లు మాత్రమే కేటాయించారు. తాజా బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని కాస్త పెంచినప్పటికీ.. జనగణన అంచనా వ్యయం కంటే ఇది చాలా తక్కువ కావడం గమనార్హం. జనాభా లెక్కలు, ఎన్‌పీఆర్ ప్రక్రియకు దాదాపు రూ.12వేల కోట్ల పైనే ఖర్చవుతుందని దాదాపు ఐదేళ్ల క్రితం కేంద్రం అంచనా వేసింది. రూ.8,754 కోట్లతో2021లో జనగణన చేపట్టాలని, రూ.3,941 కోట్లతో



జాతీయ జనాభా నమోదు నవీకరించాలన్న ప్రతిపాదనలకు 2019 డిసెంబరులో అప్పటి కేంద్ర కేబినెట్ ఆమోదించింది. అయితే, కొవిడ్ కారణంగా ఆ ప్రణాళిక ఆగిపోయింది. అప్పటి నుంచి ప్రభుత్వం దీన్ని అట్టే (హోల్డ్‌లోనే) పెట్టింది. సార్వత్రిక ఎన్నికల తర్వాత జనగణన ఉంటుందని గతంలో అమిత్ షా ప్రకటన చేసినప్పటికీ... ఆ దిశగా ప్రయత్నాలేమీ జరగట్లేదు. ఇప్పుడు బడ్జెట్‌లో స్వల్ప కేటాయింపులు చేయడంతో జనాభా లెక్కలు ఈ ఏడాదీ జరిగే అవకాశాలు కనిపించడం లేదు.

## క్యాన్సర్ రోగులకు ఊరట - కస్టమ్స్ డ్యూటీ తొలగింపు

**ఢిల్లీ :** క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే కీలకమైన మూడు ఔషధాలపై పూర్తిగా కస్టమ్ డ్యూటీని ఎత్తివేశారు. వీటిపై కస్టమ్ డ్యూటీని 10 శాతం నుంచి సున్నాకు తగ్గించారు. "క్యాన్సర్ రోగులకు ఉపశమనాన్ని అందించడానికి మూడు ఔషధాలను కస్టమ్స్ సుంకాల నుంచి పూర్తిగా మినహాయింపులు ఇస్తున్నాను. మెడికల్ ఎక్స్-రే యంత్రాల్లో వినియోగించే ఎక్స్‌రే ట్యూబ్లు, ఫ్లాట్ ప్యానల్ డిటెక్టర్లపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీలో మార్పులను ప్రతిపాదిస్తున్నాను" అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

1. ఆయూష్ మంత్రిత్వ శాఖకు బడ్జెట్‌ను రూ.3000 కోట్ల నుంచి రూ.3,712 కోట్లకు పెంచారు.
2. ఆరోగ్య శాఖకు కేటాయించిన మొత్తం బడ్జెట్‌లో... ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు రూ.87,656.90 కోట్లు, ఆరోగ్య పరిశోధన శాఖకు రూ.3,301. 13 కోట్లు ప్రతిపాదించారు.
3. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు గతంలో కంటే ఈసారి బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి.
4. కేంద్ర ప్రాయోజిత పథకాలలో జాతీయ హెల్త్ మిషన్ కార్యక్రమానికి బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. గతంలో 31,550.87 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ.36,000 కోట్లకు దాన్ని పెంచారు.
5. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకానికి రూ.7,300 కోట్లు కేటాయించారు. ఆ నేషనల్ టెలీ మెంటల్ హెల్త్ కార్యక్రమానికి రూ.65 కోట్ల నుంచి రూ.90 కోట్లకు బడ్జెట్‌ను పెంచారు.
6. నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్‌ను రూ.200 కోట్లు కేటాయించారు.
7. స్వయం ప్రతిపత్తి గల ఆరోగ్య సంస్థల బడ్జెట్‌ను రూ.17250.90 కోట్ల నుంచి రూ.18013.62 'కోట్లకు పెంచారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని ఎయిమ్స్‌కు రూ.4,523 కోట్లు కేటాయించారు.
8. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌కు కేటాయింపులు రూ.2,295.12 కోట్ల నుంచి రూ.2,732.13 కోట్లకు పెరిగాయి.